కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 20, జూన్ 2026 | 16 పేజీలు



ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలి

ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందించి పూర్తి వివరాలు సేకరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

2లో

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలి





సారీ.. SIR

నత్త నడకలో నడుస్తున్న ఎన్నికల సర్

ఉమ్మడి జిల్లాలో పూర్తి స్థాయిలో లేని బిఎల్వోలు

సర్ సవరణ కోసం ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న అధికారులు

ఎన్ని రోజులకు పూర్తయ్యేనోనన్న సందేహాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరి సిబ్బందికి నోటీసులు

2లో

భారత ఎన్నికల సంఘం ప్రతిస్థాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఆశించిన స్థాయిలో నడుస్తలేదనే తెలుస్తోంది. అధికారులు సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెక్తున్నా ప్రత్యేక సమగ్ర సవరణ నత్త నడక ప్రయాణం కనిపిస్తోంది. ఇప్పటికే కేంద్ర పాలిత రాష్ట్రాలను కలుపుకుని సుమారు 16రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం ఘనంకాలు చెబుతున్నాయి. వేగవంతమైన పట్టణీకరణ, అధిక స్థాయి వలసలు, కొత్తగా అర్హులైన ఓటర్లు చేరడం, నివేదించబడని మరణాలు, విదేశీ అక్రమ వలసదారుల పేర్లను తొలగించడం భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉద్దేశంగా చెబుతోంది.

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

వారసత్వ ఉద్యోగాలకు చమర గీతం

సింగరేణినీ అప్పుల ఊబి లో నెట్టుతున్న రేవంత్ ప్రభుత్వం

ఏఎల్పిబాయి బాటలో మాజీ ఎమ్మెల్సీ కవిత

రామగిరి ప్రభాతవార్త కార్మికులకు పల్లె ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యంగా గ్రామాలలో ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని సింగరేణి సంస్థకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల ఊబి లో నెట్టుతుందని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.



2లో



2లో

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇళ్లు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త : ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, వారి సొంతింటి కలను సాకారం చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం పరిధిలోని గోవిందుపల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు.

ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలి

ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందించి పూర్తి వివరాలు సేకరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించాలి

బీఎల్‌వోలకు సమగ్ర శిక్షణ అందించి పూర్తి అవగాహన కల్పించాలి

మ్యాప్డ్, అన్‌మ్యాప్డ్ ఓటర్ల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

రాజకీయ పార్టీలతో నిరంతర సమన్వయం కొనసాగించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..

ఎస్.ఐ.ఆర్. కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త; ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్.) కార్యక్రమంలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందించి పూర్తి వివరాలు సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం అమలు, మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. తఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో ఎస్.ఐ.ఆర్. కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు.అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు కూడా ఈ ప్రక్రియలో భాగమని తెలిపారు. ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 నాటి ఎస్.ఐ.ఆర్. ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు. 2002 తర్వాత కొత్తగా చేర్చిన ఓటర్లు పాత ఓటర్లతో సంబంధాన్ని లేదా కొత్త నమోదు ఆధారాలను చూపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో మ్యాప్డ్, అన్‌మ్యాప్డ్ ఓటర్ల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి పూర్తి వివరాలు సేకరించాలని, మొదటి దశలో పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలు అడగవద్దని స్పష్టం చేశారు. ప్రతి బీఎల్‌వోకు ఎస్.ఐ.ఆర్. నిబంధనలు, విధివిధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బీఎల్‌వోలు ప్రజలకు సుపరిచితంగా ఉండాలని, వారికి గుర్తింపు కార్డులు అందించాలని ఆదేశించారు. ఎఫ్.ఏ.క్యూ. పుస్తకాలను తయారు చేసి ప్రతి బీఎల్‌వోకు అందించాలని సూచించారు. భారత పౌరసత్వ నిర్ధారణకు అనుమతించే 11 రకాల పత్రాల పై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంతో పాటు గుర్తింపు ఆధారాల సేకరణకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి బీఎల్‌వో వద్ద తగినంత సంఖ్యలో ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్‌వోలకు బీఎల్‌ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించి సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.జూలై 31, 2026న డ్రాఫ్ట్ ఎస్.ఐ.ఆర్. ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని సూచించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30లోగా సమర్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని పేర్కొన్నారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు.జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరి అయినా ఒకరి పత్రం సమర్పించాలని తెలిపారు. డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రుల ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 నాటికి వాటి పరిష్కార ప్రక్రియ పూర్తి చేసి అక్టోబర్ 1, 2026న తుది ఎస్.ఐ.ఆర్. ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఓటర్లు వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని చెప్పారు. ఫారం సమర్పించిన ప్రతి ఓటరు తప్పనిసరిగా రసీదు తీసుకో వాలని సూచించారు.రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని, కార్యక్రమ పురోగతిని వారికి తెలియజేయాలని సూచించా రు. ఎన్నికల ప్రక్రియలో పూర్తిస్థాయి నిష్పాక్షికత పాటించాలని, ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను పూర్తిగా అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలో రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. బీఎల్‌వోలకు అవస రమైన శిక్షణ కార్యక్రమం శనివారంతో పూర్తవుతుందని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల ముద్రణ మరో రెండు రోజుల్లో పూర్తవు తుందని చెప్పారు. బీఎల్‌వో కిట్ల తయారీ పూర్తిచేసి పంపిణీ చేస్తున్నా మని వివరించారు. ఈ వీడియో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత ,ఆర్డీవోలు కాన్ఫరెన్స్‌లో సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇళ్లు మంత్రి అడ్లూరి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీవాసులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిశీలించిన మంత్రి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామానికి చెందిన రేవేళ్ల లావణ్య–శ్రీధర్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అనంతరం పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షం లో కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి, సామాజిక న్యాయాన్ని అందించడానికి రాహుల్ గాంధీ నిబద్ధతతో కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రధానిగా చూడాలని ప్రజల ప్రధాన ఆకాంక్ష అని, భవిష్యత్తులో అది తప్పకుండా సాకారమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావల్లి గంగన్న,ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ యాదవ్,మాజీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,సర్పంచులు మ్యాక స్వామి , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

వారసత్వ ఉద్యోగాలకు చమర గీతం

సింగరేణినీ అప్పుల ఊబి లో నెట్టుతున్న రేవంత్ ప్రభుత్వం

ఏఎల్పిబాయి బాటలో మాజీ ఎమ్మెల్సీ కవిత

రామగిరి ప్రభాతవార్త కార్మికులకు పల్లె ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యంగా గ్రామాలలో ప్రభుత్వాన్ని అసహ్యించుకుంటున్నారని సింగరేణి సంస్థకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల ఊబి లో నెట్టుతుందని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం రామగుండం ఏఎల్పీ డివిజన్‌లోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్‌తో కలిసి నిర్వహించిన ‘బాయి బాట్ట కార్యక్రమంలో పాల్గొన్న కవిత కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికులతో తనకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని, అధికారం ఉన్నా లేకపోయినా కార్మికుల పక్షాన నిలబడటం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలం మారిందని, కార్మికులకు కార్మిక చట్టాలు, హక్కులు, నియమ నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పడిందని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం హెచ్ఎంఎస్ తరఫున మచ్చలేని నాయకుడిగా రియాజ్ అహ్మద్ పనిచేస్తున్నారని కొనియాడారు. కార్మిక సంక్షేమం కోసం పోరాడే శక్తులకు తమ రాజకీయ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతానికి చెందిన మంత్రి ఎన్నడూ సింగరేణి కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని కవిత విమర్శించారు. గతంలో కాటారం ప్రాంతంలో కొమురం భీం విగ్రహ స్థాపన కార్యక్రమానికి వెళ్లిన సమయంలో తనతో పాటు కొమురం భీం మనుమడిని కూడా అరెస్టు చేయించిన ఘటనను గుర్తు చేస్తూ, అప్పటి ప్రభుత్వ వైఖరిని ఆమె తప్పుబట్టారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని, ముఖ్యంగా పింఛన్లు పెంపు, రైతుబంధు ఇవ్వక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేక హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. అనంతరం సెంటినరీ కాలనీలోని హెచ్ఎంఎస్ కార్యాలయం వద్ద హెచ్ఎంఎన్, టీఆర్ఎస్ జెండాలను కవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, హెచ్ఎంఎన్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సింగరేణి సంస్థ అభివృద్ధి, బకాయిల విడుదల తదితర అంశాలపై భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని కవిత తెలిపారు.ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోస్కిక అశోక్, కొమ్ము మధునయ్య, శాంతి స్వరూప్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సారీ..SIR

నత్త నడకలో నడుస్తున్న ఎన్నికల సర్

ఉమ్మడి జిల్లాలో పూర్తి స్థాయిలో లేని బిఎల్వోలు

సర్ సవరణ కోసం ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

కలెక్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న అధికారులు

ఎన్ని రోజులకు పూర్తయ్యేనోనన్న సందేహాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరి సిబ్బందికి నోటీసులు

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో : భారత ఎన్నికల సంఘం ప్రతిస్థాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ఆశించిన స్థాయిలో నడుస్తలేదనే తెలుస్తోంది. అధికారులు సిబ్బంది ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నా ప్రత్యేక సమగ్ర సవరణ నత్త నడక ప్రయాణం కనిపిస్తోంది. ఇప్పటికే కేంద్ర పాలిత రాష్ట్రాలను కలుపుకుని సుమారు 16రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం ఘనంకాలు చెబుతున్నాయి. వేగవంతమైన పట్టణీకరణ, అధిక స్థాయి వలసలు, కొత్తగా అర్హులైన ఓటర్లు చేరడం, నివేదించబడని మరణాలు, విదేశీ అక్రమ వలసదారుల పేర్లను తొలగించడం భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉద్దేశంగా చెబుతోంది.

ఉద్దేశం

అర్హులైన పౌరులను మిస్ కాకుండా మరణించిన, శాశ్వతంగా మార్చబడిన, నకిలీ, పౌరుల ఓటర్ల పేర్లను తొలగించడం ద్వారా భారతదేశం అంతటా కచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లక్ష్యంగా 2025 అక్టోబరు 27న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా ప్రధాన ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2002 నుండి, ఈసీఐ స్పెషల్ రివిజన్ ఆఫ్ ఇంటెన్సివ్ నేచర్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇక్కడ సాధారణ ఇంటెన్సివ్ రివిజన్ కాకుండా, ఎన్యూమరేటర్లు ఇప్పటికే ఓటర్ల వివరాల ప్రక్రియ 2004 వరకు కొనసాగింది. అనేక మంది ఓటర్లు అక్రమ వలసదారులుగా లేదా ద్వంద్వ పత్రాలను ఉపయోగించి ఓటరు గుర్తింపు కార్డులను పొందారని ఎన్నికల కమిషన్ గుర్తించింది. ప్రతిపక్షాలు వలసదారులు వ్యతిరేకించినా దేశ సంరక్షణ కోసం భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టి త్రికరణ శుద్ధితో ముందుకు వెళ్లడం ప్రతీ భారతీయ పౌరులు అభినందించాల్సిన విషయంగా కనిపిస్తుంది.

ఎలా ముందుకు

భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రారభించిన ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ అధికారులు ప్రతి ఇంటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫామ్‌లను ఇస్తారు. ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కొత్త ఫామ్‌ను నింపి, వారికి సమర్పిస్తే రశీదు కాపీని అందజేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది. అదే చిరునామాలో ఓటర్లు నివసిస్తున్నారా లేక చనిపోయారా లేదా మరో ప్రాంతానికి శాశ్వతంగా తరలి వెళ్లారా అనేది అధికారులు పరిశీలిస్తారు. మునపటి ఓటర్ల జాబితాతో వారి వివరాలు సరిపోలుతున్నాయో లేదా ఏదైనా తేడాలుంటే, ఆ ఓటరు నుంచి వివరణ కోరుతారు. ఓటర్ల జాబితాలో అప్పటికే ఉన్న ఓటర్లకు మాత్రమే ధ్రువీకరించి ఓటరు జాబితాను ప్రచురించిన తర్వాతనే కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన ఫామ్‌లను స్వీకరిస్తారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోయినా, పాత ఓటర్లు వేరే ప్రాంతంలో కొత్తగా రిజిస్టర్ చేసుకోవాలనుకున్నా, కొత్తగా ఎవరినైనా చేర్చడంపై అభ్యంతరం ఉన్నా ఈ దశలో అప్లికేషన్ ద్వారా అప్పీల్ చేయొచ్చని సంఘం పేర్కొన్నది. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఒక డిప్యూటీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఉంటారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించి, అవసరమైన సవరణలను చేపడతారు.

నోటీసులు

ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొంటున్న సిబ్బంది కొన్ని కారణాలతో ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. సిబ్బంది ఓటరు ఇంటికి వెళ్తే ఓటరు అందుబాటులో లేకపోవడం, కిరాయి ఇల్లు కావడం కాళీ చేసి వెళ్లడం, కాలం చేసినా సమాచారం అందుబాటులో లేకపోవడం 2002జాబిత సరిపోక పోవడం బిఎల్‌వోలకు తలనొప్పిగా మారుతుందని చర్చలు వినిపిస్తున్నా యి. ఈ కారణంగా ఇచ్చిన టార్గెట్ అందుకోక పోవడంతో పై అధికారుల నుండి కొంత మంది సిబ్బందికి నోటీసులు వచ్చినట్టు తెలుస్తోంది. పని వత్తిడి కారణంగా కొందరు సిబ్బంది సారీ సర్ అని పెదవి విరుస్తున్నారు. సారీ SIR అంటే దేశానికి అత్యంత ప్రమాదమని అధికారులు సిబ్బంది ప్రజలు సంయుక్తంగా విజయవంతం చేయాలనీ సామాజిక వేత్తలు, మేధావులు ప్రజా సంఘాలు కోరుతున్నారు.

జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి అని ప్రభుత్వ విప్ మరియు పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. వారం రోజుల్లోగా అంటే జూలై మొదటి వారం లోపు పంట వివరాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, జిల్లా వ్యవసాయ అధికారులతో వానాకాలం సీజన్ దృష్ట్యా పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రారంభమైన వర్షాకాలం సీజన్లో పంటల సాగు వివరాలు, యూరియా అవసరం మరియు ప్రస్తుత నిలువలు, యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం గురించి వ్యవసాయ అధికారులతో చర్చించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రస్తుత వానకాలం సీజన్లో పంట అంచనాలకు గాను



ఎలినో ప్రభావంతో వరి పంట సాగు తగ్గిపోయే అవకాశం ఉందని అన్నారు. ఎస్సారెస్పీ ద్వారా సంవృద్ధిగా సాగునీరు అందుతుందని, జిల్లాలో తగ్గుతున్న సాగుకు అనుకూలంగా యూరియా బస్తాలు ఉంటాయని, యూరియా కొరత లేనేలేదని, కొరత అనే అంశానికి తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళను నమ్మించి బంగారం అపహరించిన కేటుగాళ్లు

ఇద్దరు కేటుగాళ్ల అరెస్ట్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తన మెడలోని బంగారు ఆభరణాలను విక్రయించేందుకు సిద్ధమైన ఒక నిరుపేద మహిళను నమ్మించి, మోసం చేసి పరారైన ఇద్దరు ఘరానా కేటుగాళ్లను జగిత్యాల టౌన్ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి చోరీకి గురైన బంగారు పుస్తెలు,గుండ్లను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ వెల్లడించారు.వివరాలు ఇలా ఉన్నాయి కథలాపూర్ మండలం తాండ్రయల గ్రామానికి చెందిన గండి లలిత తన కుమారుడి అనారోగ్య కారణాల రీత్యా జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె సమీపంలో గల మహదేవ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించింది. అయితే,వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రి బిల్లు చెల్లించడానికి ఆమె వద్ద డబ్బులు లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది.విధిలేని పరిస్థితుల్లో తన మెడలోని బంగారు పుస్తెలు,గుండ్లను విక్రయించి బిల్లు చెల్లించాలని భావించింది. జూన్16వ తేదీన ఆసుపత్రి ప్రాంగణంలో ఆమె ఈ విషయమై ఆందోళన చెందుతుండగా,అక్కడే ఉన్న ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె దీనస్థితిని ఆసరాగా చేసుకుని మోసానికి తెరలేపారు.తాము ఆ బంగారాన్ని మార్కెట్‌లో మంచి ధరకు విక్రయించి పెడతామని నమ్మబలికారు.అమాయకత్వంతో ఆమె ఆ ఆభరణాలను వారి చేతికి ఇవ్వగా,వారు క్షణాల్లో ఆ సొమ్ముతో రంగుమార్చి అక్కడి నుంచి పరారయ్యారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుప్రియ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో



శుక్రవారం సాయంత్రం జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.స్పందించిన టౌన్ ఎస్సై సుప్రియ,కానిస్టేబుళ్లు జీవన్,చంద్రశేఖర్‌లతో కలిసి రంగంలోకి దిగి సదరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో వారిని క్షుణ్ణంగా విచారించగా,ఆసుపత్రి వద్ద మహిళను మోసం చేసి తామే ఆ బంగారాన్ని కాజేసినట్లు నేరాన్ని అంగీకరించారు. నిందితులను రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం షాత్రాజ్ పల్లికి చెందిన కత్తెరపాక దేవేందర్,కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్‌కు చెందిన నంద్యాల తిరుపతిరావు గా గుర్తించారు.నిందితుల నుంచి చోరీ సొత్తును పూర్తి స్థాయిలో రికవరీ చేసి,వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.బాధితురాలికి న్యాయం చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్సై సుప్రియ,కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

అనుమానాస్పద స్థితిలో ఉపాధ్యాయురాలి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని వావిలాలపల్లిలో నివాసం ఉంటున్న ఒక ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వావిలాల పల్లి కు చెందిన సుధా(51) రామడుగు మండలంలో మోడల్ స్కూల్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. పెళ్లయిన కొద్ది రోజులకే భర్తతో విభేదాలు రావడంతో విడాకులు తీసుకొని ఒంటరిగా ఉంటున్న సుధా మానసిక స్థితి సరిగ్గా లేక చికిత్స తీసుకుంటుంది. రెండు రోజుల క్రితం తన మనోవ్యాధికి సంబంధించి చికిత్స నిమిత్తం హైదరాబాద్కు వెళ్లి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఇంట్లో అమెరికా నుండి వచ్చిన సుధ చెల్లెండ్లు మరో గదిలో పడుకున్నారు. సుధ తండ్రితో కలిసి హాల్ లో సోఫా లో పడుకుంది.అర్ధరాత్రి దాటిన తర్వాత బెడ్ రూమ్ తలుపులు బయట నుండి మూసేసిన సుధ ఉదయం తల్లి బయటకు వెళ్ళగానే లోనికి రాకుండా తలుపులు వేసింది.ఆమె ప్రవర్తన పై అనుమానం వచ్చిన తండ్రి వంటింట్లో ఉన్న సుధను పాలు నేను కల్పిస్తానని చెప్పి పంపడంతో అసహనానికి గురయిన సుధ గొడ్డలితో తనకు తానే గాయపరుచుకుని అక్కడికక్కడే మృతి చెందింది. సుధను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే చనిపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే కుటుంబ సభ్యులు మానసిక స్థితి సరిగా లేక తనకు తానే గాయపరచుకొని మృతి చెందిందని విచారణలో పోలీసులకు తెలిపారు. మానసిక స్థితి సరిగా లేక తనకు తాను గాయపరచుకొని మృతి చెందినట్లు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక నిఘా

-ఒకేరోజు 80 వాహనాలు సీజ్ - ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న 80 వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య తమ సిబ్బందితో కలిసి నగరంలోని పలు ప్రధాన చౌరస్తాల్లో ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్లు పూర్తిగా లేనివి, నంబర్లు స్పష్టంగా కనిపించకుండా ఉన్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ.. మోటార్ వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనానికి స్పష్టమైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండటం తప్పనిసరని స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను ఉపయోగించి కొందరు చట్టవ్యతిరేక పనులకు, రోడ్డు ప్రమాదాలకు పాల్పడి తప్పించుకునే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి వాహనాల వల్ల నేరస్థులను గుర్తించడం కష్టతరంగా మారుతుందని, అందుకే వీటిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.వాహనదారులు తమ వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లను మాత్రమే అమర్చుకోవాలని సూచించారు.తనిఖీల్లో పట్టుబడిన 80 వాహనాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు, సరైన పత్రాలు సమర్పించి, నంబర్ ప్లేట్ బిగించిన తర్వాతే వాహనాలను వదిలిపెడతామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్యలతో పాటు పలువురు ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ దుర్మరణం

ముత్తారం, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో వలస కూలీ తిరుపతి దుర్మరణం చెందాడు. శుక్రవారం ముత్తారం మండలం పరిధిలోని కేశనపల్లి గ్రామ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బతుకుదెరువు కోసం ఈ ప్రాంతానికి వలస వచ్చిన ఆంధ్రప్రదేశ్ వలస కూలీ తిరుపతి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గోదావరిఖని నుంచి ఓడేడుకు అతివేగంగా దూసుకొచ్చి టిజి 22 టి 2551 నెంబర్ గల గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రత వల్ల శరీరానికి తీవ్ర గాయాలై ఆయన సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తిరుపతి మరణంతో ఆయన కుటుంబ సభ్యులు, తోటి వలస కూలీలు తీవ్ర విషాదంలో మునిగారు. ఇల్లు గడవడం కోసం వలస వచ్చి ఇలా ప్రమాదంలో ప్రాణాలు విడవడం స్థానిక ప్రజలను ఎంతగానో కలచివేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

హత్యాయత్నం నిందితుడిపై కేసు నమోదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

హత్యాయత్నానికి పాల్పడిన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నిందితుడు కందుకుల దస్తగిరి పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గతంలో ఇదే గ్రామానికి చెందిన కందుకుల సుమలత ఇంట్లో చోరీకి యత్నించిన కేసులో నిందితుడిగా అరెస్టై జైలుకు వెళ్లాడు. బెయిల్ పై విడుదలైన దస్తగిరి కేసును ఉపసంహరించుకోవాలని పలుమార్లు బాధితురాలిని బెదిరించినట్లు ఎస్సై తెలిపారు. ఆమె అంగీకరించకపోవడంతో కక్ష పెంచుకున్న నిందితుడు, ఈ నెల 18 న తెల్లవారుజామున బాధితురాలు తన ఇద్దరు పిల్లలతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో హ్యాక్సా బ్లేడ్ సహాయంతో కిటికీ ఇనుప గ్రిల్లులను కత్తిరించి ఇంటిలోకి ప్రవేశించి, ఆమె మెడను చేతులతో బిగించి హత్య చేయడానికి ప్రయత్నించాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు లింగన్నపేట గ్రామ శివారులోని ఖమాన్ ప్రాంతంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. అతని నుండి నేరానికి ఉపయోగించిన హ్యాక్సా బ్లేడ్‌తో పాటు టీజీ23ఏ4279 నంబరు గల బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. నిందితుడు గతంలో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపులో రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన పెద్దపల్లి జిల్లాకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



విద్యా ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపినందుకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి, జిల్లా విద్యాశాఖ అధికారులకు విశిష్ట గౌరవం లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం లిహైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.విద్యా రంగంలో నాణ్యతాభివృద్ధి, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల, పాఠశాలల సమర్థ నిర్వహణలో పెద్దపల్లి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపినందుకు ఈ గుర్తింపు లభించింది. వేలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యా రంగ భాగస్వాములు మరియు సిబ్బంది అందరికీ జిల్లా యంత్రాంగం అభినందనలు తెలియజేసింది. జిల్లా విద్యా రంగ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ గౌరవం సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు.

ఒడ్యాడ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతుల ప్రారంభం

ఘనంగా సరస్వతి పూజ,

అక్షరాభ్యాసం, అన్నప్రాశన

భీమారం, ప్రభాతవార్త:

గ్రామ విద్యాభివృద్ధికి మరో కీలక అడుగుగా భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఎల్‌కేజీ, యూకేజీ ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి పూజ, అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించి చిన్నారుల విద్యా ప్రస్థానానికి శుభారంభం పలికారు.పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యారంభం చేయగా, అన్నప్రాశన కార్యక్రమాన్ని కూడా తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.



అనంతరం ఎంఈవో మధుసూదన్, ఎంపీడీఓ నీరజ, గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ చేతుల మీదుగా ప్రీప్రైమరీ తరగతులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి ఆధునిక విద్యా వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం సర్పంచ్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పలువురు గ్రామస్తులు ప్రశంసించారు. ఎఎపీసీ చైర్మన్ దాసరి లహరి, కంప్లెక్స్ హెచ్ఎం వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, ఉపాధ్యాయులు లింగమూర్తి, ప్రశాంతరేఖ, ధనలక్ష్మి, మురళి, మహేందర్, పంచాయతీ కార్యదర్శి రమ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ నాయకులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాబోయే రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌన్సిలర్లు తోట గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు బొద్దురి సతీష్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబేరి సత్యనారాయణ, గుంటుక ప్రసాద్, దాసరి రాజశేఖర్, నజ్జు, రిజ్వాన్ పాషా, సంగ లింగం, జిందం లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, ఏఆర్ అక్బర్, ఎతిరాజం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పీజీ సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థుల విజయ ప్రభంజనం

కోరుట్ల, ప్రభాతవార్త :

శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో జాల మేఘన 7.18 జీపీఏ, తోట మాధవి 7.14 జిపిఏ, బబ్బిలి మాధురి 7.02 జిపిఏ, సాజన 7.01 జిపిఏ, ఎం కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో తయ్యబా ఫిర్దౌస్ 7.07 జిపిఏ, శనిగారపు కావ్య 7.03 జిపిఏ తో యూనివర్సిటీలోనే అత్యుత్తమ ఫలితాల ను సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్,








గల్ఫ్ కార్మికుడు మృతి పట్ల దుబాయ్‌లో గంగపుత్ర సంఘం నివాళులు

మల్యాల/ ప్రభాతవార్త



జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్లి సెలవు పై స్వదేశానికి చేరుకొని, వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఇటీవల సిరిసిల్ల జిల్లాలోని కట్ట లింగంపేట లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తోటి కార్మికుడైన ఎల్ల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల దుబాయ్ లోని తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించింది,ఎన్నారై పాలసీని తక్షణమే అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఐ పాలసీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే అమలుచేసి గల్ఫ్ కార్మికుడు శ్రీనివాస్ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసే ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో గల్ఫ్ వింగ్ అధ్యక్షులు కటకం రమ్ము, తోకల శంకర్ ఉపాధ్యక్షులు బింగిరాజు ప్రధాన కార్యదర్శి పల్లికొండ గంగన సాయ ముఖ్య సభ్యులు పుట్టి రాజు, బింగి నరసయ్య, ఉట్నూర్ నరసయ్య , ఇల్లు టప నరేష్ మేడి రమేష్, పల్లికొండ అనిల్, జంబర్తి నరేష్, తిరుపతి, మహేష్, కొండ్ర నారాయణ , బింగి పోచన్న, పవన్, మేడి సుధాకర్, కూనారపు రాకేష్ పాల్గొన్నారు

కార్పొరేట్ స్థాయిలో విద్య నుఅందిస్తున్న ప్రభుత్వం

మల్యాల/ ప్రభాతవార్త



తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేటర్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,అందులో భాగంగా నూతనంగా అన్ని హంగులతో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలంలోని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గ్యాధ కుమార్ అన్నారు,శుక్రవారం గ్రామంలో నూతనంగా ఈ విద్యా సంవత్సరం ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ను ఆయన ప్రారంభించారు, కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కిరీటి, వార్డు సభ్యులు జల ,రాధ, అంజయ్య పాల్గొన్నారు



పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



పైడిమడుగు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన పాఠ్య సామగ్రిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భూమేష్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు సూచించారు. ఉప సర్పంచ్ సుజాత శ్రీనివాస్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు ఆశా రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సర్ పై బిఎల్ఓ, బిఎల్ఏలకు శిక్షణ తరగతులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోలోని మండల స్థాయి బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ శిబిరం శుక్రవారం ఏర్పాటు చేశారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కోరుట్ల ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చడంతో పాటుగా అనర్హులను జాబితాలో నుండి తొలగించడానికి జూన్ 25 నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వ తారీకు వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారం ను పంపిణీ చేస్తారని, ఆ తర్వాత ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి ఎన్యుమరేషన్ ఫారం తీసుకుంటారన్నారు. ఫారం లో పాత ఫోటో, ప్రస్తుత ఫోటో జత చేసి పుట్టిన తేదీ, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, తల్లిదండ్రుల వివరాలు, భాగస్వామి యొక్క వివరాలు తీసుకోవాలని, గతంలో 2002లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ జాబితాలోని మీ తల్లిదండ్రుల లేదా తాతల యొక్క వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో నింపవలసి ఉంటుందన్నారు.సర్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనేలా బిఎల్వోలు, బిఎల్ఏలు కృషి చేయాలని ఆర్డిఓ జీవాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి తహసిల్దార్ కృష్ణ చైతన్య, రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

మేడిపల్లి ప్రభాతవార్త::మండలంలోని దమ్మన్నపేటగ్రామంలోబాసరకు



ఎంపికైన ప్రభుత్వ పాఠశాలవిద్యార్థుల ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానించారు. ..ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని గ్రామస్తులు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు...అలాగే గ్రామంలో నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.. ఎంపీడీఓ అంజుమ, సర్పంచ్ తో పాటు మండలకాంగ్రెస్ నాయకులుసింగిరెడ్డి నరేష్ రెడ్డి, రమేష్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

భూముల సర్వేకు వేగవంతమైన చర్యలు

-కలెక్టర్ కె. హరిత

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 19, ప్రభాతవార్త :

జిల్లాలో నకలు లేని గిరిజన భూములు, సాదా బైనామా దరఖాస్తులు, భూ సంబంధిత పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో కలిసి భూముల సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల్లో భూ సమస్యలను గ్రామాల వారీగా గుర్తించి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే నిర్వహణలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకుని పనులు పూర్తి చేయాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను నెలాఖరులోగా పరిశీలించి అర్హులైన వారికి త్వరితగతిన పరిష్కారం అందించాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన



భూ సంబంధిత దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజనగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, రెవెన్యూ శాఖ అధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 19 ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా స్పష్టం చేశారు. శుక్రవారం దిలవార్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. హాజరు పట్టికను తనిఖీ చేసి ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. పలు సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. పుస్తక జ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి విషయాన్ని శ్రద్ధగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉన్న కూరగాయలు, వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు.



సరుకులు వచ్చిన వెంటనే నాణ్యత చూసి, మంచి సరుకులనే వాడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పోషకాహార భోజనాన్ని అందించాలని స్పష్టం చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మండల ప్రత్యేక అధికారి (డీఆర్ఓ) రాథోడ్ రమేష్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి సరిహద్దు వివాదానికి శాశ్వత పరిష్కారం చూపండి

-ఆర్డీఓకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి వినతి పత్రం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల సరిహద్దుల్లోని రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం చలిగల్,హస్నాబాద్ గ్రామాల సర్పంచులు రాజేందర్, మల్లారెడ్డిలతో కలిసి స్థానిక ఆర్డీఓతో పాటు రూరల్,అర్బన్ మండలాల తహసీల్దార్లకు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ,జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ రెవెన్యూ పరిధిలోని జగిత్యాలకోరుట్ల ఆర్అండ్‌బీ రహదారి నుండి జగిత్యాల రూరల్ మండలం చల్గల్ రెవెన్యూ పరిధి వరకు ఉన్న గ్రామీణ రహదారిని తక్షణమే సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల ప్రకారం సదరు ప్రాంతంలో రహదారి ఉన్నప్పటికీ,క్షేత్రస్థాయిలో హద్దుల నిర్ధారణ లేకపోవడంతో నిత్యం రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రహదారి పునర్నిర్మాణానికి, అత్యవసర మరమ్మత్తులు చేపట్టడానికి కొన్ని సాంకేతిక,చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని,దీనివల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత గ్రామాల సర్పంచులు,గ్రామ పంచాయతీ పాలకవర్గాలు సైతం ఈ రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని ఎప్పటి నుంచో కోరుతున్నట్లు ఆయన అధికారులకు వివరించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,రెండు మండలాల రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని కోరారు. అధికారిక సర్వే నిర్వహించి,శాశ్వత ప్రాతిపదికన హద్దులు నిర్ణయించాలని,విజ్ఞప్తి చేశారు. సరిహద్దు వివాదాలు తొలగిపోతే ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు లేకుండా రహదారి పూర్తిస్థాయి నిర్మాణ పనులు చేపట్టేందుకు మార్గం సుగమం అవుతుందని జీవన్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఘనంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నూగిల్ల మల్లన్న, కౌన్సిలర్లు, కొమ్ము సుధాకర్, మొలుగూరి కమల్, గుజ్జుల కుమార్, టౌన్ ప్రెసిడెంట్ భూషణ వేణి సురేష్ గౌడ్, భూత గడ్డ సంపత్, బొంకూరి అవినాష్ గ్రామాల సర్పంచ్ ఊరకొండ కుమార్ తదితరులున్నారు.

గోపరపల్లి విద్యార్థులకు అక్షర అభ్యాసం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల కాంప్లెక్స్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలల అక్షరాభ్యాస కార్యక్రమం లో భాగంగాఓదెలా కాంప్లెక్స్ లోని ఎంపీ యుపిఎస్ గోపరపల్లి అలాగే ఎంపీ సీపీఎస్ ఓదెల పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు వి పద్మ అక్షరాభ్యాసం చేయించారు అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు నోటు పుస్తకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గోపారపల్లి సర్పంచ్ మధ్యన వేణి రవి యాదవ్, సిపిఎస్ మరియు యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప సర్పంచ్ లావణ్య ,వార్డు సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



టాస్క్,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ, ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడంతో పాటు, ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, 10వ తరగతి, ఇంటర్మీడియట్ , డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 28 సంవత్సరాల మధ్య ఉండాలని, ?ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 22, ఉదయం 10:00 గంటలకు టాస్క్ ప్రాంతీయ కేంద్రం, పెద్దపల్లి ఆర్టీసీ బస్టాండ్ బస్ డిపో ప్రాంగణం పక్కన హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9154909057, 9959892960 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గంజాయి సేవించిన వ్యక్తి అరెస్టు

రామగిరి ప్రభాతవార్త



నిషేధిత గంజాయిని సేవించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామగిరి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం పన్నూరులోని మంథని జేఎన్టీయూ కళాశాల వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వరంగల్‌కి చెందిన కొలిపాక వినయ్ (ప్రస్తుత నివాసం పన్నూరు) అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. గంజాయి సేవించడన్న అనుమానంతో కిట్టు ద్వారా పరీక్షించగా అతను గంజాయి సేవించాడని తెలిసింది. అదుపులోకి తీసుకొని విచారించగా తన స్నేహితుడి వద్ద కొంత గంజాయిని కొనుక్కొని వచ్చి త్రాగి వెళ్తున్నానని తెలిపాడు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి కోర్టు ద్వారా సదరు వ్యక్తిని డి అడిక్షన్ సెంటర్ కి పంపించడం జరుగుతుందని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని గంజాయి సేవించి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్ కోరారు.

హిమనీ మోడల్ హైస్కూల్‌లో ఘనంగా 'వికసిత్ భారత్' చిత్రలేఖన పోటీలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 'వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని హిమనీ మోడల్ హైస్కూల్‌లో చిన్నారులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సంఘపట్ల సునీతఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ సింగం పద్మ పర్యవేక్షించారు.ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై, చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దూరిశెట్టి మమత, పిండేరు భానుప్రియ, మేడిపల్లి పుష్ప రెడ్డి, పవన్ సింగ్, వొడ్నాల రమేష్, వొడ్నాల మహేష్, కాశెట్టి తిరుపతి, సోమలక్ష్మి, మ్యాకల లక్ష్మి, పిండేరు శ్రవణ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి:

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, అంటువ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ విభాగం సిబ్బందితో కలిసి వర్షాకాల కార్యాచరణపై సమీ క్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైనేజీలు, మురికి కాలువలను వెంటనే శుభ్రపరిచి వర్షపు నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా టెమోఫాస్, మలాథియన్ స్ప్రే చేయడంతో పాటు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రతి రోజు సాయంత్రం ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్న ఆయన, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్-2026 సుప్రీంకోర్టు మార్గ దర్శకాల ప్రకారం చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ మేరకు సమావేశంలో ప్రొజెక్టర్ ద్వారా సంబంధిత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు మణికంఠ, డాక్టర్ వాణి,డా. అంజిత్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మెట్‌పల్లిగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణాన్ని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ గౌశ్రీ మైలారపు లింబాద్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని కిరాణా దుకాణాల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించే దిశగా మున్సిపాలిటీ చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ముఖ్యంగా భావితరాల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ నిల్వలను పూర్తిగా క్లియర్ చేసుకునేందుకు జూలై 31 వరకు గడువు ఇవ్వాలని వ్యాపారులు కోరగా, అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంలో వ్యాపారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరిన చైర్మన్, నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం పట్టణంలో ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత మెట్‌పల్లి లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని జువ్వాడి భవన్‌లో శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి దేశ రాజకీయాల్లో ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు మరింత కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బత్తుల నరేష్, రెబ్బాస్ మహేష్ యాదవ్,నునుగొండ నరేష్,కాజా అజిమ్, పందిరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయిని సురేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఆదినాయకులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కోసి మిఠాయి పంపిణీ చేసారు. అనంతరం లింగారెడ్డి మాట్లాడుతూ....రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గతంలో అధికారం ఉన్న రాష్ట్రాలలో పేదల కోసం అభివృద్ధి,సంక్షేమ పనులతో పాటు పలు సంస్కరణలను గుర్తు చేస్తూ రాహుల్ గాంధీ ని కొనియాడారు. రాబోవు కాలానికి భారత దేశ ప్రధాని గా బాధ్యతలు చేపట్టాలని లింగా రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దం రాజారెడ్డి, ఎలుగందుల రాములు గుప్తా, జిల్లా రైతు నాయకులు పుడుకరపు గంగారెడ్డి, జవీద్, ఇల్లెందుల సుభాష్, కుందేళ్ళ మురళి, పిట్టల కుమార్, కళ్లెం నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీభావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జూరపు శ్రీనివాస్ శుక్రవారం మెట్పల్లి పట్టణంలోని సాయి శ్రీనివాస్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజ్జూరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ భవిష్యత్తులో ఈ దేశానికి ప్రధాన మంత్రి అయి తన సేవలను దేశ ప్రజలకు వినియోగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ అవుట్ల లక్ష్మణ్,డాక్టర్ రమేష్, హాస్పిటల్స్ సిబ్బంది మనీషా,దీపిక పాల్గొన్నారు.





మెట్‌పల్లి వార్త

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించి, అంగన్వాడీ పౌష్టికాహారం, సేవలు, ఉపయోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత అన్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండున్నర సంవత్సరాల పిల్లలు గల ప్రతి ఇంటికి గృహ సందర్శన చేశారు. ప్రీ స్కూల్ పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే కొత్తగా అంగన్వాడికి వచ్చే పిల్లల పేర్లు నమోదు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల రాజారామ్, ఉప సర్పంచ్ కసాడి తిరుపతి, విడిసి అధ్యక్షులు గాండ్ల సంపత్, పంచాయతీ కార్యదర్శి మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, అంగన్వాడీ టీచర్లు బిజ్జూరపు శ్రీదేవి, నేరెళ్ల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

వాల్గొండలో ఘనంగా బోనాల పండగ

మల్లాపూర్ ప్రభాత వార్త



మల్లాపూర్ మండలంలోని వాల్గొండ లో గ్రామంలో ఘనంగా బోనాల పండుగ శుక్రవారం నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పందిరి నాగరాజు ఆధ్వర్యంలో గంగమాతకి బోనాలు సమర్పించారు. అనంతరం అర్చకులు గంగమాత కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికై కృషి చేస్తా

సర్పంచ్ చేపూరి సుమలత.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: గ్రామ అభివృద్ధికై,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ చేపూరి సుమలత జీవన్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సహకారంతో రూ.5 లక్షలతో డ్రైనేజీ, రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. నిధుల మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పిల్లి చిన్న మల్లేశం, పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారు చేపట్టాలి

-ఫుడ్ సేఫ్టీ అధికారిని అరుణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పానీ పూరి తయారీ నాణ్యమైన ఆహార పదార్థాలతో చేపట్టాలని ఫుడ్ సేఫ్టీ అధికారిని అరుణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పానీ పూరి విక్రయ కేంద్రాలు, తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల , మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమక్షంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారూ. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యమని, ఆహార భద్రత ప్రమాణాల అమలులో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు తెలిపారు. పట్టణంలో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యత లేని ఆహార పదార్థాలను వెంటనే స్వాధీనం చేసుకొని పూర్తిగా ధ్వంసం చేసి చెత్త బండిలో వేయడం జరిగిందన్నారు. సంబంధిత నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలనీ. ఆహార పదార్థాల నిల్వ, తయారీ, విక్రయాలలో నిరక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై జరిమా నాలు విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి ఏంజిలో మాథ్యూస్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ

లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పేద ప్రజలకు అండగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము పనిచేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదిఖాలలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు భారంగా భావించకూడదని ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అన్నారు. ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే కష్టమైన ఈ రోజుల్లో ప్రభుత్వము కళ్యాణ లక్ష్మి పేరిట అందిస్తున్న లక్ష రూపాయలు ఎంతోకొంత ఖర్చులకు ఉపయోగపడతాయని అన్నారు. నిరుపేదలకు అండగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉందన్న భరోసా కల్పిస్తుందన్నారు. ఆడపిల్ల పుట్టగానే తల్లిదండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సమాజంలో మగ పిల్లల కంటే ఆడపిల్లలే చదువులో మంచి మంచి ర్యాంకులు, ఉద్యోగాల్లో రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందన్నారు. మండల వ్యాప్తంగా 95 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్స హనుమాన్లు, ఆర్ ఐ లు సత్యం, ప్రశాంత్ లతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 163 మంది ఇంటర్వ్యూలో ఎంపిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కాలేజ్ సౌజన్యంతో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 163 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ జగన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మ్యాజిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కళాశాలలో జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఏడు కంపెనీల ఆధ్వర్యంలో అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందల ప్రసాద్, సర్పంచ్ రాజు, మండల మైనార్టీ అధ్యక్షులు జమాల్, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి నరేష్, సీనియర్ నాయకులు బాలరాజు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, ఉస్మాన్, సతీష్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



గురుకుల విద్యార్థినికి ముఖ్యమంత్రి నగదు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని మందాడి హనీకి రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం నగదు పురస్కారం అందించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నగదు అందించారు. పదవ తరగతిలో 586/600 సాధించిన హనీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొసైటీలో రాష్ట్రములో రెండవ స్థానం సాధించినందుకు నగదు అందించినట్లు ప్రిన్సిపాల్ సంధ్యారాణి పేర్కొన్నారు. కేశవ పట్నం మండలానికి చెందిన హనీ చదువులోదిట్ట అని కొనియాడారు. ఉత్తమ ఫలితాల సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సుంకపాక శ్యామల ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబాన్ని ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఏఎంసి డైరెక్టర్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతరాజ్ దేవయ్య, అబ్బు రాజిరెడ్డి, ఎల్కపల్లి శ్రీనివాస్, తొత్తల్ల మహేందర్, కొడుముంజ బుమయ్య, సుంకపక శంకరయ్య తదితరులు ఉన్నారు..



సిరిసిల్ల వార్త



ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తుకు మార్గదర్శిగా, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తు ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల నరసింగం గౌడ్, మచ్చ శ్రీనివాస్, గుగ్గిల శ్రీకాంత్ ల, మునిగల రాజు, భైరనేని రాము, జూపల్లి రాజేశ్వరరావు, పొన్నాల పరుశరాములు, చెన్నమనేని ప్రశాంత్, కొత్త రవి గౌడ్, భరత్ గౌడ్, నుద్దాల కర్ణాకర్, సామల గణేష్, బాబోలి, మహేందర్, ఎడ్ల తిరుపతి, జలంధర్ రెడ్డి, చందు, పయ్యావుల శ్రీనివాస్, మిరాల శ్రీనివాస్ యాదవ్, శ్రీరామ్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ ప్రజలను ఏకం చేయడం కోసం భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ పోకడలపై నిరం తరం పోరాడుతూ, సామాన్య ప్రజలపక్షాన నిలుస్తున్న ప్రజానేత, భావి తరాల భవిష్యత్ నాయకులు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్స హనుమాన్లు, నాయకులు పిట్ల వెంకటి, బంగ్లా రాజు గౌడ్, మల్యాల రాజ్వీర్, అక్కపల్లి బాలయ్య, గుర్రం రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, గౌరిశంకర్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపెళ్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, శ్రీనివాస్, గుడికాడి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజాం, రాజనర్సు, ఎడబోయిన ప్రభాకర్, కోటలింగం ,లక్కం నాంపల్లి, వేషాల వెంకటి, పెద్దవేని మల్లయ్య, నుస్రత్, శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ముస్తాబాద్ ప్రభాతవార్త: ముస్తాబాద్ మండలములో ఆదివారం నిర్వహించబోయే ప్రపంచ ఆరోగ్య దినోత్సవము సందర్భంగా యోగ కార్యక్రమాలను విజయవంతం చేయాలని హోమియోపతి మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ముస్తా బాద్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో గ్రామసర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిపే యోగ కార్యక్రమాలకు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థుల ఆహారం విషయంలో ప్రభుత్వం నిబంధనలు పాటించాలి

-కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులు ప్రతి రోజులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని పురాతన పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచి పై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి



వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి, ఎలాంటి నిరక్ష్యం లేకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థికి సమానంగా, సమయానికి, సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాం సత్యసాయి పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలోని శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస మహోత్సవం కన్నులపండువగా సాగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో,శ్రీ సత్యసాయి సేవా సమితి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఉదయం పది గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛారణలు,మంగళవాయిద్యాల నడుమ పూజాధికాలు ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వరునికి,చదువుల తల్లి సరస్వతీ దేవికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించి విద్యాబుద్ధులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల విద్యాభ్యాసానికి కావలసిన పాఠశాల బ్యాగులు, పలకలు,బలపాలు,లూసిడా హ్యాండ్ రైటింగ్ పుస్తకాలతో పాటు పెన్,పెన్సిల్,ఎరేజర్, రూలర్లతో కూడిన స్టేషనరీ కిట్లను సమితి ప్రతినిధులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు పల్లి పట్టీలు, అరటిపండ్లు,చాక్లెట్లను ప్రసాదంగా అందజేసి, స్వామివారి దివ్య విభూతి ప్రసాదాలను పంపిణీ చేశారు.అక్షర దీక్ష స్వీకరించిన విద్యార్థులంతా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ అక్షరాభ్యాస మహోత్సవంలో అంతర్గాం గ్రామ సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ బాలు గౌడ్,వార్డ్ మెంబెర్ వసంత,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.వీరితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు శ్రీలత, గుర్రాల రఘుపతి రెడ్డి,ఉపాధ్యాయులు బండపెల్లి చంద్రశేఖర్ రావు,బావు సుజన, సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ బట్టు రాజేందర్,ప్రతినిధులు చిటుమల్ల లక్ష్మీనారాయణ,పిప్పరి రాజేందర్,గుండ అర్చన, జిల్లా రవళి,గౌరిశెట్టి సాధన,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొడిమ్యాలలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ చేస్తున్న కృషి ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు. యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని



అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోతే రోడ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ చే కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ భావి భారత ప్రధానిగా ఎదగాలని నాయకులు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, సీనియర్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్, సేవాదళ్ అధ్యక్షులు ముకేశ్ ఖన్నా, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



జగిత్యాల వార్త

సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాట యోధుడు రాహుల్

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు

రాయికల్ ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య విలువలు,రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకునిరాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని ఆయన దెబ్బకు బిజెపి పార్టీ ఇతర పార్టీలతో జట్టు కట్ట వలసి దుస్థితి వచ్చిందని అన్నారు.దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తి గా నిలిపాయన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు.నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు.దేశంలో సుస్థిరమైన ప్రజా పాలన అందించగల ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని మత చాందస వాదులు మతాల పేరు చెప్పి గెలిచే ప్రయత్నం చేసిన బడుగు బలహీనవర్గాల సంక్షేమం పట్ల ఆలోచన గలిగిన రాహుల్ గాంధీ దేశంలోనే అత్యున్నతమైన నాయకుడిగా పేరుపొందిరని అన్నారు.దేశ ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు మరింత బలంగా,అభివృద్ధి దిశగా సాగాలంటే రాహుల్ గాంధీ వంటి నాయకత్వం అవసరమని అన్నారు.దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే దూరదృష్టి, ప్రజల పట్ల అంకితభావం కలిగిన నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,సర్పంచ్ భారతపు రాజేష్, నాయకులు బాపురపు నర్సయ్య,తలారి రాజేష్,పడిగెల రవీందర్,మున్ను,సామల్ల వేణు,అల్లె పురుషోత్తం,సింగని రమేష్,ఇర్ఫాన్, బొద్దుల శివ,కాశ వేణి రాజేష్,ఆరె శ్రీనివాస్,బోదాసు జలపతి,తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చిత్రాలకు అనువైన ప్రదేశం జగిత్యాల

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

ప్రముఖ సినీ కథా రచయిత జె. కె. భారవి...ఆధ్యాత్మిక చిత్రాలకు చక్కనైన ప్రదేశం జగిత్యాల జిల్లా అని, ఇక్కడి పుణ్యక్షేతంలు వైభవంగా ఉండి ఆధ్యాత్మిక చిత్రాలకు అనువుగా ఉన్నాయని ప్రముఖ సినీ గేయ, కథా రచయిత, అన్నమయ్య, శ్రీ రామదాసు, పాండురంగ చిత్రాల ఫేం జె.కె.భారవి అన్నారు. శుక్రవారం ఇక్కడి పుణ్యక్షేతాల దర్శనార్థం విచ్చేసిన జె. కె. భారవి కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ను కలవడానికి జగిత్యాల లో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా జె. కె. భారవి ని శాలువాతో ఘనంగా సన్మానించారు గుండేటి రాజు. వారి వెంట ప్రముఖ దర్శకుడు ఓం సాయి ప్రకాష్, సంగీత దర్శకుడు కె. లక్ష్మణ్ సాయి, అసిస్టెంట్ డైరెక్టర్ బిక్షు, శ్రీనాథ్, క్రాంతి ఉన్నారు.



ప్రజాపాలన జయకేతనం

99 రోజుల అద్భుత ప్రగతి ప్రస్థానం...!

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ఖిప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖి కరీంనగర్ జిల్లాలో చారిత్రాత్మక విజయాలను నమోదు చేసింది. మార్చి 6, 2026న ప్రారంభమై జూన్ 12 వరకు కొనసాగిన ఈ కార్యక్రమం, పాలనను ప్రజల గడప ముంగిటకు చేర్చి, అభివృద్ధికి కొత్త అర్థాన్ని ఇచ్చింది..జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించింది.

పరిశుభ్రతలో సరికొత్త రికార్డు:

జిల్లావ్యాప్తంగా 4,290 ఫ్లెక్లను వేగంగా పరిష్కరించి సేవలను వేగవంతం చేశారు. 318 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో పాఠశాలలు, అంగన్‌వాడీలు, ప్రజా రవాణా కేంద్రాలను శుభ్రం చేసి శోభాయమానంగా తీర్చిదిద్దారు. భద్రతలో ఖిఅరైవ్ అలైవ్ఖి: రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపట్టిన ఖిఅరైవ్ అలైవ్ఖి కార్యక్రమం విశేష స్పందన పొందింది. 318 గ్రామాల్లో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేసి, ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. దీంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గింది.

అన్నదాతకు వెన్నుదన్ను:

రైతు భరోసా ద్వారా 1,93,544 మంది రైతులకు రూ. 143.55 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేశారు. 319 కేంద్రాల ద్వారా దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి రైతులకు రూ. 554 కోట్లు అందించారు.రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించారు.

సంక్షేమ పథకాల పండుగ:

లక్షలాది కుటుంబాలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందాయి..కొత్తగా 45,920 కార్డుల మంజూరు.మహిళల ఉచిత ప్రయాణాల ద్వారా రూ. 334 కోట్ల లబ్ధి.1.58 లక్షల మందికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ.1.73 లక్షల మందికి ఉచిత విద్యుత్ ద్వారా రూ. 153 కోట్ల ప్రయోజనం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం, విద్యార్థులకు మెరుగైన కోచింగ్, ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా మెరుగైన ఆరోగ్యం ప్రజలకు చేరువయ్యాయి.

నిరుద్యోగులకు ఉపాధి బాట:

జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖిమెగా జాబ్ మేళాఖిలో 78 ప్రైవేట్ కంపెనీలు పాల్గొనగా, వందలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించేలా ప్రణాళికలు అధికారులు సిద్ధం చేస్తున్నారు.99 రోజుల ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదు, పాలనపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన ఓ యజ్ఞం అనే చర్చ జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ, కరీంనగర్ జిల్లా నేడు రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచిందనీ ప్రజలు చర్చించుకుంటున్నారు....



అక్రమ ఇసుక రవాణా నిల్వ లపై ఉక్కు పాదం, మోపుతాం..

కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్..

వెల్ధిలో కార్డెన్ అండ్ సెర్చ్॥ వాహనాలు, ఇసుక డబ్బులు స్వాధీనం

మానకొండూర్, ప్రభాతవార్త :

అక్రమ ఇసుక రవాణా, నిలువలపై ఉక్కు పాదం మోపుతామని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని వెల్ధి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణలో భాగంగా శుక్రవారం ఉదయం కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వెల్ధి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చట్టాని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా శిక్షించక తప్పదని హెచ్చరించారు. మానేరు వాగులో నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వెల్ధి గ్రామంలో గత కొద్ది రోజులుగా అక్రమ రవాణా, ఇసుక డంపులు నిలువ చేస్తున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు దాడులు చేపట్టి నిల్వచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకొని పలు వాహనాలపై కేసులు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలో అక్రమ రవాణా, గంజాయి, పేకాట, బెట్టింగ్లు వంటి అక్రమాలకు పాల్పడుతున్న వారి సమాచారం అందించాలని తెలిపారు. మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే మొదటిసారిగా భారీ జరిమానా విధిస్తామని, రెండోసారి పాల్పడితే బైండోవర్ చేపడతామని, మూడోసారి పట్టుబడితే సంబంధిత వాహనాలను శాశ్వతంగా స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల రక్షణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు...

ఉలిక్కిపడ్డ వెల్ధి గ్రామ ప్రజలు..

మానకొండూర్ మండలంలోని వెల్ధి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామునే కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం(కార్డన్ అండ్ సెర్చ్) ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించగా పోలీస్ బలగాలతో గ్రామం పొలమేరా పోలీస్ బలగాలతో దిగ్బంధమైంది. దీంతో గ్రామ ప్రజలు తెల్లవారు జామున లేచి చూసేసరికి వంద మంది పోలీసుల బలగాలతో గ్రామంలోని ప్రతి ఇంటిని సోదాలు చేస్తూ, వాహన పత్రాలను తనిఖీ చేపట్టారు, అక్రమంగా నిల్వ చేపట్టిన ఇసుక డంపులను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు 86 వాహనాలను తనిఖీ చేపట్టగా నంబర్ ప్లేట్ లేకుండా, వివిధ పత్రాలు సరిగా లేనట్టు వంటి 11 వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో పోలీసులు తనిఖీ చేపడుతుంటే గ్రామంలో ఏం జరుగుతుందని, మా గ్రామంలో 35 సంవత్సరాల క్రితం పోలీసు బలగాలు, పారా మిలిటరీతో గ్రామమంతా ఆనాడు నక్సలిజం ప్రభావంతో సోదాలు చేపట్టారని, మళ్లీ ఈనాడూ కొన్ని ఏళ్ల తర్వాత అదేవిధంగా గ్రామమంతా పోలీస్ బలగాలతో దిగ్బంధం చేపట్టి సోదాలు చేయడంతో ఆ రోజులను మళ్లీ ప్రజలు గుర్తు చేసుకున్నారు. గ్రామంలో పోలీస్ బలగాలతో తనిఖీలు చేపడుతుంటే అసలు మా గ్రామంలో ఏం జరుగుతుంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ సీఐ శ్రీలత, తిమ్మాపూర్ సిఐ బొల్లం రమేష్ యాదవ్, కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు తిరుపతి, వంశీకృష్ణ, సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

కమీషనరేట్ వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు చర్యలు చేపట్టారు. యువత ప్రధానంగా బాదకద్రవ్యాల బారిన పడుతుండడంతో ఒకవైపు అవగాహన కల్పిస్తూనే మరోవైపు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దానిలో భాగంగా శుక్రవారం కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠ శాలలు, కళాశాలలు, విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న దుకాణాలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకకాలంలో అనిఖీలు చేపట్టారు.ఈ ప్రత్యేక తని ఖీల్లో మొత్తం 99 పాన్ షాపులను పరిశీలించగా, నిషేధిత పొగాకు ఉత్ప త్తులు, గుట్కా, సిగరెట్లు తదితర వస్తువులను విక్రయిస్తున్న వారిపై తనిఖీల సందర్భంగా కరీంనగర్ వన్‌టౌన్ పరిధిలో 11 కేసులు, టూ టౌన్ పరిధి లో 13 కేసులు, త్రీ టౌన్ పరిధిలో 8 కేసులు, కొత్తపల్లి పరిధిలో 3 కేసులు, హుజూరాబాద్ పరిధిలో 8 కేసులు, కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, జమ్మికుంట పరిధిలో 4 కేసులు, వీణవంక పరిధిలో 1 కేసు, ఇల్లందకుంట పరిధిలో 3 కేసులు నమోదు చేశారు. మొత్తం 99 షాపులను తనిఖీ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై 52 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చే ట్టారు. తనిఖీల సందర్భంగా నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకు న్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ మాట్లా డుతూ, యువతను మాదకద్రవ్యాలు మరియు హానికరమైన పొగాకు ఉత్ప త్తుల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్య లు చేపడుతోందన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్ర యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.ఇలాంటి ప్రత్యే క తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, నిషేధిత వస్తువుల విక్ర యాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సీపీ కోరారు.



కరీంనగర్ వార్త



గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి

కలెక్టర్ చిత్రా మిశ్రాజిల్లా కేంద్రంలోని ప్రధాన పశువైద్యశాల సందర్శన

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

గ్రామాల్లో విరివిగా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, పశు వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న జిల్లా ప్రధాన పశువుల ఆసుపత్రిని



కలెక్టర్ సందర్శించారు.రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రి ద్వారా పశువులకు అందిస్తున్న సేవలు, వాక్సినేషన్, మందుల వివరాలు తెలుసుకున్నారు. గదులు కలియ తిరుగుతూ ల్యాబరేటరీ, శస్త్ర చికిత్స గదులు, ఎక్స్ రే గది , మందుల గది పరిశీలించారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రి ముందు శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని పరిశీలించి.. తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. పాత భవనం స్థానంలో ఫౌంటెయిన్, పార్కింగ్ ప్లేస్, జంతువుల శవపరీక్ష ఏర్పాటు చేయాలన్నారు.పక్కనున్న మరో భవనాన్ని జంతువుల ఆపరేషన్ కోసం వినియోగించాలని సూచించారు.అన్ని పరికరాలను సద్వినియోగం చేసుకుంటూ పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్లు నరేష్ కుమార్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులకు ఎక్మో ఒక సంజీవని

డాక్టర్ తపస్వి కృష్ణ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిన్న రోగులను కాపాడటంలో ఖిఎక్మోఖి విధానం ఒక సంజీవనిలా పనిచేస్తోందని యశోద హాస్పిటల్స్ (సోమాజిగూడ) కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ వెల్లడించారు.శుక్రవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసి ఆమె వివరాలు వెల్లడించారు.ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ వంటి వ్యాధులతో ఊపిరితిత్తులు ఆక్సిజన్ అందించలేని స్థితికి చేరినప్పుడు ఈ విధానాన్ని ఉపయోగిస్తారనీ పేర్కొన్నారు.ఈ యంత్రం శరీరం వెలుపల ఉండి, చెడు రక్తాన్ని గ్రహించి, అందులోని కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి, ఆక్సిజన్‌ను చేర్చి తిరిగి శరీరంలోకి పంపిస్తుందన్నారు.ఊపిరితిత్తుల మార్పిడికి అవసరమైన దాత దొరికే వరకు రోగి ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఇది కీలకంగా పనిచేస్తుందనీ వివరించారు.ఎక్మో సపోర్ట్‌పై ఉన్న రోగులకు ఖిడబుల్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ఖి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని చెప్పారు.ఈ శస్త్రచికిత్సలో గుండెఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం అత్యంత సమన్వయంతో వ్యవహరించాల్సి ఉంటుందని తపస్వి తెలిపారు.శస్త్రచికిత్స అనంతరం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ పాటిస్తామని ఆమె తెలిపారు.రోగిని సురక్షితంగా వెంటిలేటర్ నుంచి బయటకు తీసుకువచ్చి, ప్రత్యేక వ్యాయామాల (రిహాబిలిటేషన్) ద్వారా వారు సాధారణ జీవితం గడిపేలా చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు.చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, అత్యాధునిక మోలిక సదుపాయాలతో ప్రాణాలను నిలపడం సాధ్యమేనని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ జీవన్,యశోద హాస్పిటల్ ప్రతినిధులు సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ గురువు మందల సాంబశివరెడ్డికి విద్యార్థుల ఘన నివాళి

కమలాపూర్: ప్రభాత వార్త.

రిటైర్డ్ జిహెచ్ఎం మందల సాంబశివరెడ్డి, దశదినకర్మ సందర్భంగా ఆయన శిష్యులు గురుఋణం తీర్చుకునేందుకు మానవతా కార్యక్రమం చేపట్టారు.199798 విద్యా సంవత్సరంలో శ్రీరాములపల్లి యుపియస్‌లో 7వ తరగతి చదివిన విద్యార్థుల బృందం గురువు జ్ఞాపకార్థం గ్రామంలోని ముఖ్య కూడళ్ల వద్ద 5 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ విద్యార్థులు మాట్లాడుతూ, శ్రీరాములపల్లి గ్రామంలో సాంబశివరెడ్డి 12 సంవత్సరాల పాటు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన తమ జీవితాల్లో ఆదర్శ ఉపాధ్యాయుడిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు దైవం మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అక్బర్, గడ్డం శంకర్, తౌటం రాజు, సీహెచ్ రాజు, మోహన్, రవి, శ్రీకాంత్, కుమారస్వామి, టి. మాధవి, శ్రీలత, సుచరిత, శ్రీదేవి, కళ్యాణి, టి. కవిత, స్వరూప, రమాదేవి, ఎం. మాధవి తదితర మాజీ విద్యార్థులు పాల్గొన్నారు.



వంగపల్లి గ్రామ విద్యార్థినికి ఎంబీబీఎస్ పట్టా

- గ్రామంలో హర్షం

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన పోడేటి మేఘన, తల్లిదండ్రులు పోడేటి మొగిలి, రేణుక దంపతుల కుమార్తె, టీఆర్ఆర్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఐదేళ్ల ఎంబీబీఎస్ కోర్సును

విజయవంతంగా పూర్తి చేసింది.ఈ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో టీఆర్ఆర్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ రామ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా మేఘన తన ఎంబీబీఎస్ డిగ్రీ పట్టాను అందుకుంది.చిన్నతనం నుంచే వైద్య వృత్తిపై ఆసక్తి పెంచుకున్న మేఘన, కష్టపడి చదివి ఈ ఘనత సాధించింది. తల్లిదండ్రులు, గురువుల సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని ఆమె తెలిపింది. మేఘన విజయంపై వంగపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన విద్యార్థిని వైద్యురాలిగా రాణించడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రాహుల్ గాంధీ 56వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి సజ్జాద్ మహమ్మద్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్పందన బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని కరీంనగర్ డిసిసి ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కొమ్మిడి రాకేష్ రెడ్డి, సాయినీ రవి, పిడుగు భాగ్యక్క, శ్రీపతి రెడ్డి లు కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కౌన్సిలర్లు పొనగంటి విష్ణు, శ్రీపతి నరేష్ గౌడ్, దొడ్డ శ్రీకాంత్, పింగిలి చైతన్య రమేష్, దొడ్డే సంధ్య నవీన్, పిడుగు భాగ్యక్క, మానస, పాత ప్రసాద్, రాజు, సజ్జు, పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా సజ్జాద్ మహమ్మద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఉపయోగపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ పర్లపల్లి విజయ్, కౌన్సిలర్లు యట్ల సునీత అశోక్, శ్రీపతి స్వర్ణలత నరేష్ గౌడ్, చందరాజు, మాచర్ల రాజు, ఒగ్గు రమేష్, ఏగేత సుజాత అశోక్, దిడ్డి రాము, కూతాటి తిరుపతి, నాయకులు, యూత్ కాంగ్రెస్ పింగిలి చైతన్య రమేష్, దొడ్డే సంధ్య నవీన్, పర్లపల్లి నాగరాజు, ధర్మల శ్రీకాంత్ , గాలిబు నవీన్, రోమాల రాజ్ కుమార్, బుడిగె శ్రీకాంత్, రాచపల్లి సాగర్ , సిద్దు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక యువకులు పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సంకల్పించారు.



మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.....

కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపిన బీఎస్పీ నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బిఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.ఈ



సందర్భంగా బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇంచార్జీ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు రూ 16,600 ఉన్న నెల సరి జీతాన్ని కనీసం రూ 26,000 కు పెంచాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి, కార్మికులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ ప్రతి కార్మికునికి డబుల్ బెడ్ రూం/ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, సానిటరీ కార్మికులకు రక్షణ వస్తువులు ఇవ్వాలని, కార్మికులకు 8 గంటలు మాత్రమే పని కుదించాలని డిమాండ్ చేశారు.వారి డిమాండ్లను నెరవేర్చని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, హుజూరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి గరిగే చంద్రయ్య (విశ్రాంతి ఉపాధ్యాయులు), జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కోరే రంజిత్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు మొలుగూరి శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజక వర్గ మీడియా, సోషల్ మీడియా ఇంచార్జీ మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం ను సన్మానించిన అడ్డిదారుల సంఘం నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా తిరిగి మళ్లీ పదవి బాధ్యతలు చేపట్టిన రుద్రాక్ష మల్లేశం ను అడ్డిదారుల సంఘం ఆధ్వర్యంలో అడ్డిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్డిదారులు, గుమస్తాలు,దడువాయిలు, అమాలీలు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ 56వ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ



ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య నాయకత్వంలో శుక్రవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ నిర్వహించారు. జమ్మికుంట పురపాలక సంఘం పరిధిలో మోత్కుల గూడెం ప్రాథమిక పాఠశాలలో జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అరటి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి మమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని జమ్మికుంట స్పందన బ్లడ్ డొనేషన్ కేంద్రంలో రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు 20 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జూడో యాత్ర నడుస్తూ పేదల, బడుగు బలహీన వర్గాల కష్టాలు, నష్టాలు తెలుసుకొని వారి తరఫున పార్లమెంట్లో పోరాడుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయినేని పరుష రామారావు, టిపిసిసి ఎన్నికల ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాచనపల్లి సర్పంచ్ పర్లపెల్లి విజయ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, కార్యదర్శి దొడ్డే శ్రీకాంత్, మేకల అశోక్, లింగారావు సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య , ఎగ్గని శ్రీనివాస్, బొంగోని వీరన్న గౌడ్, నాగేందర్, పిడుగు భాగ్యలక్ష్మి , తోట సప్న, ఉడుగుల మల్లయ్య, జమ్మికుంట పురపాలక సంఘం కాంగ్రెస్ కౌన్సిలర్స్ చందరాజు, ఒగ్గు రమేష్, మాచర్ల రాజు, కుతాటి తిరుపతి, పొనగంటి విష్ణువర్ధన్, శ్రీపతి స్వర్ణలత నరేష్, యట్ల సునీత అశోక్, ఎగిత సుజాత అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్, మానస, పురేళ్ళ రాకేష్, దారుముల శ్రీకాంత్, రాచపల్లి సాగర్, మండల నాయకులు దొగ్గల భాస్కర్, చారి, శ్రీనివాస్ యాదవ్, టెంకురాల కిషోర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పాఠశాలల సమీపములో ..పాగాకు ఉత్పత్తులు,మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు...ఎస్సై.

వీణవంక, ప్రభాత వార్త:

పాఠశాలల సమీపములో వంద మీటర్ల వరకు పొగాకు ఉత్పత్తులు, మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు.శుక్రవారం వీణవంక మండల ములోని చల్లూరు గ్రామములో వంద మీటర్ల వరకు ఉన్న ఫాన్ షాపులను ఎస్సై ఆకస్మిక తనికి చెయ్యగా,6 కిలోల తంబాకు ఉత్పత్తులు లభ్యం కాగా వాటిని సీజ్ చేసి,దుకాణం విక్రయదారులైన ఎం డి ముస్తార్,ఎండి జిలానీ,ఎండి మసీరుద్దన్ ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



రైతాంగానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్

ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన సహకార సంఘాల కార్యదర్శులు

సుల్తానాబాద్,ప్రభాతవార్త:

జిల్లాలో యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ కీలకమని సహకార సంఘాల కార్యదర్శులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం తరలింపు, చెల్లింపుల విషయంలో ఎమ్మెల్యే నిరంతరం పర్యవేక్షణ చేవట్టారని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల విజయవంతమైన నిర్వహణకు అందించిన సహకారానికి కృతజ్ఞతగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలో శ్రమించిన పీఏసీఎస్ కార్యదర్శులు, కేంద్రాల ఇన్‌చార్జిల సేవలను అభినందించారు. రైతు



సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్‌కు రైతాంగం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా సహకార సంఘ అధ్యక్షులు కేశెట్టి విక్రమ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు మదన్ మోహన్, ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి బూరుగు సంతోష్ , డైరెక్టర్ వల్లకొండ రమేష్ మరియు సి ఈ ఓ లు సురేష్, రవీందర్ రెడ్డి, సతీష్, నబియొద్దీన్, దేవేందర్, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు ఉత్సవాలు

ఓదెల,ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద గల పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను డబ్బు చప్పుల తో జటముక చప్పుల మధ్యల శివసత్తుల పూనకాలతో మహిళలు ఘనంగా పోచమ్మ బోనాలను ఎత్తుకొని పోచమ్మ గుడి వద్దకు తీసుకువెళ్లారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మాట్లాడుతూ పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రామ ప్రజలందరికీ పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ అందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ఉజ్జైతుల శంకరయ్య కనికి రెడ్డి సూరి, వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య రాచర్ల అశోక్ ఇతర సభ్యులు తోపాటు కనికి రెడ్డి రాజయ్య సాయి వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

జిల్లా ఆసుపత్రిలో 5 క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతం

-పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

-ఐదు రకాల సర్జరీలు విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందాలకు ప్రత్యేక అభినందనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జిల్లా ఆసుపత్రిలో 5 క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతం అయ్యా యని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. శుక్రవారం డిసిహెచ్ఎస్ కార్యాలయము పెద్దపల్లి వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లా ఆసుపత్రిలో ఐదుగురు రోగులకు వేర్వేరు క్లిష్టమైన సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ధర్మారం మండలానికి చెందిన 30 సంవత్సరాల మహిళకు గర్భాశయం లోపలి భాగంలో గడ్డ పాలిప్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఎండోస్కోపిక్ విధానంలో పాలిపెక్టమీ శస్త్రచికిత్స నిర్వహించి తొలగించారు. వెంకట్రావుపల్లికి చెందిన 45 సంవత్సరాల వ్యక్తికి పిత్తాశయంలో రాళ్లు ఉండటంతో లాపరోస్కోపిక్ కోలెసిస్టెక్టమీ శస్త్రచికిత్స ద్వారా పిత్తాశయాన్ని తొలగించారు. అలాగే 23 సంవత్సరాల మహిళకు మొదటి కాన్పు సమయంలో తీవ్ర గుండె సమస్య ఉండగా, అప్పటి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్ సూచనల మేరకు డాక్టర్ శ్రీధర్ 15 రోజులు శ్రమించి కాపాడారు. ఇప్పుడు రెండవ గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా పరీక్షలు చేస్తూ, ఈరోజు అత్యంత అప్రమత్తతతో శస్త్రచికిత్స నిర్వహించి రెండవ కాన్పును విజయవంతం చేశారు. ప్రస్తుతం తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారు. మరోవైపు 45 సంవత్సరాల ఊబకాయం 95 కిలోల బరువు గల మహిళకు హిస్టరెక్టమీ శస్త్రచికిత్స విజయవంతంగా చేశారు. ధర్మారం మండలానికి చెందిన 85 సంవత్సరాల వృద్ధ మహిళకు తుంటి ఎముక ఫ్రాక్చర్ నెక్ ఆఫ్ ఫీమర్ సమస్యకు బైపోలార్ హెమి ఆర్థ్రోప్లాస్టీ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి తిరిగి నడిచే అవకాశం కల్పించారు. ఇట్టి సర్జరీలలో పాల్గొన్న లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ రాము, ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ మేఘన, డాక్టర్ వినయ్, గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రవళిక, అనేస్తేషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ భవానిలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఓదెల తహసీల్దార్‌గా వనజా బాధ్యతలు

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండల తహసీల్దార్‌గా బాణావత్ వనజా నాయక్ బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ కలెక్టర్ (గ్రూప్1) జిల్లా అధికారిణి అయిన ఆమెకు ప్రభుత్వం ఓదెల తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వడంతో శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు ఇప్పటి వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్ కుమార్ గౌడ్ ప్రస్తుతం తన సేవలను కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు రెవెన్యూ శాఖ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్ కుమార్ ఆర్ ఐ లు గౌతమ్ చంద్రమోళి సీనియర్ అసిస్టెంట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఇద్దరికీ చూపులు ప్రసాదించిన నేత్రదాత ఐలు బిక్షపతి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన రైలు ఐలు బిక్షపతి గౌడ్ తాటి చెట్టు పై నుండి పడి ప్రమాదవశత్తు మరణించగా వారి కుటుంబ సభ్యులకు వార్డు సభ్యులు గొర్ల శ్రీనివాస్ నేత్రదానంపై అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో ఎల్విపి ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య ఐలు సరోజన కూతురు అల్లుడు తాళ్లపల్లి శ్రావణి రాకేష్, గట్టు శ్వేత మహేష్, సంధ్య ఓదెల ప్రతినిధులు క్యాతం మల్లేశం,కొండ్ర వేణు, మేరుగు సారంగం, అల్లం సతీష్. క్యాతం.వెంకటేశ్వర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు,బాలసాని సంతోష్ నేత్రదానకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు సమాజ హితం కాంక్షించి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు ,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,ముఖ్య సలహాదారులు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమోళి ధన్యవాదాలు తెలిపారు.

పెద్దపల్లి వార్త

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఒక వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష పడింది. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 6 గురు వ్యక్తులను గోదావరిఖని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా, ఐదుగురికి 55,000 రూపాయల ఫైన్ వేయడం జరిగింది. మరొక వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడపరాదని, నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. రాంగ్ రూట్లో వెళ్లరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలియజేయడం జరిగింది.

రోడ్డుపై వ్యర్థాలు పారేస్తే జరిమానాలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ రమేష్

డైరీ యజమానికి రూ.3 వేల జరిమానా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణంలో పరిశుభ్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని కరీంనగర్ డైరీ యజమానికి రూ.3 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. దుకాణం ముందు పాల ప్యాకెట్లు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థ పదార్థాలను విచ్చలవిడిగా రోడ్డుపై పారవేయడంతో పరిసర ప్రాంతం చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది దుకాణ యజమానికి రూ.3 వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్లపై చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు, ఖాళీ బాటిళ్లు, కుళ్లిపోయిన పండ్లు తదితర వ్యర్థాలను పారవేసే వారిపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యాపారులు, ప్రజలు తమ వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను చెత్తబుట్టల్లో నిల్వ ఉంచి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని సూచించారు. పరిశుభ్రత నిబంధనలను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ఊరికి కీడు సోకిందని

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉషన్న పల్లి గ్రామంలో వివిధ కారణాలవల్ల వరుసగా మరణాలు సంభవిస్తున్నాయని ఒకరు మరణించగా వారి దినకర్మ కాకముందే మరొకరు మరొకరు ఇలా మూడు నెలల్లో సుమారు 20 నుండి 30 మంది మరణించారు అందువల్ల గ్రామస్తులు శుక్రవారం ఊరిని విడిచి వనభోజనాలకు వెళ్లారు ఉదయమునే ఎవరు ఇంటి వద్ద ఉండకుండా బయటకు వెళ్లి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉండి ఊరిలోకి చేరుకున్నారు ఇలా పోవడం వల్ల గ్రామానికి సోకిన కీడు వెళుతుందని వారి నమ్మకం ఈరోజుల్లో కూడా ఇలాంటి నమ్మకాలు ఉంటాయనుకోవడం ఈ గ్రామస్తుల వల్ల తెలుస్తుంది

ఆర్నకొండ లో ఎక్స్రెస్..లగ్జరీ బస్సులు ఆపాలని

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి

చొప్పదండి,ప్రభాతవార్త:



ఎక్స్ ప్రెస్ డీలక్స్ లగ్జరీ అన్ని బస్సులు ఆర్నకొండలో ఆగడం కోసం చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆర్నకొండ కు విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంకు చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ ఆర్నకొండతో పాటు చుట్టుపక్కల వున్న రాగంపేట, చిట్యాలపల్లి, రేవెల్లి, కురుమపల్లె, కమ్మర్ ఖాన్ పేట, మల్లాపూర్ గ్రామాల ప్రజలు బస్సులు దొరకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మల్లాపూర్ హాస్టల్, నవోదయ విద్యాలయం కిలోమీటర్ పరిధిలో ఉన్నందున ప్రజలు అందరూ ఆర్నకొండకే రావడం జరుగుతుంది. కానీ బస్సులు దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో మా గ్రామం ఆర్నకొండలో ఎక్స్ ప్రెస్ డీలక్స్ లగ్జరీ అన్ని బస్సులకు స్టాప్ లు ఉండేవి కానీ చొప్పదండి మండలం మున్సిపల్ కావడం వల్ల ఆర్నకొండ లో బస్సులు ఆపడం లేదు. కానీ ఇప్పుడు చొప్పదండి తరువాత మా ఊరే పెద్ద మేజర్ గ్రామ పంచాయతీ కావడం వల్ల ఆర్నకొండలో ఎక్స్ ప్రెస్ డీలక్స్ లగ్జరీ అన్ని బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడమల్ల గంగారం, ఉపసర్పంచ్ జక్కుల అనిల్, జిల్లా కార్యదర్శి గడ్డం తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, ఎల్లల సంతోష్ రెడ్డి, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, ఇరుకుల్ల సంతోష్ బూస అజయ్, దొంత శ్రీధర్, బొమ్మిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి...సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న రాజన్నల సంఘ భవనం, నాయీ బ్రాహ్మణ సంఘ భవనాల నిర్మాణ పనులకు నేడు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు భూమి పూజ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ పాలక వర్గం, మార్కెట్ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పెద్దమ్మ పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

ముదిరాజుల కులదైవం ఆయన పెద్దమ్మ తల్లి పట్నాలు చొప్పదండి మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ముదిరాజు కులస్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, సర్పంచ్ చొక్కాల తిరుపతి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మాజీ సర్పంచ్ నేర్మట్ల మల్లేశం, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు గుర్రం సుజిత్ రెడ్డి, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, మునగాల చందు, కొట్టే చంద్రన్న తోపాటు పలువురు పాల్గొన్నారు.



భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త:

దేశంలో ప్రతిపక్ష నేతగా అత్యంత క్షేత్రస్థాయిలో దేశ రాజకీయాల పట్ల చిత్తశుద్ధితో ముందుకెళ్తున్న రాహుల్ గాంధీ కాబోయే భారత ప్రధానమంత్రి అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ గాంధీ జన్మదినం ను పురస్కరించుకొని శుక్రవారం చొప్పదండి నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా చేస్తున్న పోరాటం, దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి ఒత్తిడి తెస్తూ ముందుకు వెళ్తున్న రాహుల్ గాంధీ సేవలను దేశ ప్రజలు కొనియాడుతున్నారని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల రాజశేఖర్, ఒలగొత్తుల సురేష్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మునగాల చందు, మున గాల సుధాకర్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, మచ్చ రమేష్, కళ్యాణపు శ్రీనివాస్, కొట్టే చందు, చాంద్ పాషా తో పాటు పలువురు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రంలో అమలుపరచిన విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇల్లు లేని నిరుపేదలందరికీ విడుదల వారీగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తూ లబ్ధిదారులను ఎంపిక చేసి విజయవంతంగా ఇల్లు నిర్మించుకునేలా, పూర్తిచేసేలా వారికి అండగా ఉండి నూతన గృహప్రవేశాల సందడి చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో గర్వించదగ్గదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చొప్పదండి మండలంలో ని పలు గ్రామా లలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరికి సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, ఒలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మునిగాల చందు, వల్లాల కృష్ణ హరి, సర్పంచులు బంధారపు అజయ్ కుమార్, లింగాల ఆనంద్, మామిడి రాజేశం, కొట్టే చందు, మచ్చ రమేష్, మహేష్ ని మల్లేశం, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, జక్కుల అనిల్, కళ్యాణపు శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



కాట్నపల్లి లో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా దీపిక హాస్పిటల్ డా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, కాట్నపల్లి ఉప సర్పంచ్ గన్ను నరేందర్ రెడ్డి, దేవేందర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు భరోసా, పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలోని వివిధ ప్రమాదాల్లో గాయపడి జిల్లా కేంద్రంలోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం శుక్రవారం సందర్శించి పరామర్శించారు.గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తూ తాడిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డారు. అలాగే, ఉప్పారమల్యాల గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు లంకదాసరి మల్లయ్య రోడ్డు ప్రమాదానికి గురై అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం హాస్పిటల్‌కు చేరుకుని బాధితులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వం, పార్టీ తరపున బాధితుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,పురుమల్ల మనోహర్,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బైరెశెట్టి సంపత్,బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకై అహర్నిశలు కృషి చేయాలిడి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే, డి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డి సి సి జిల్లా ఉపాధ్యక్షునీగా గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన పురుమాళ్ల మనోహర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మనోహర్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మా ప్రియతమ నాయకుడు డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంకి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- వేములవాడలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త:

దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని తెలంగాణ చౌక్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయమని, రాజన్న ఆశీస్సులు రాహుల్ గాంధీపై ఉండాలని వేడుకున్నారు. దేశంలో అసమానతలను రూపుమాపాలని రాహుల్ గాంధీ సంకల్పించారని, అందులో



భాగంగానే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి ముంబై వరకు పాదయాత్ర చేశారని, పాద యాత్ర చేస్తున్న సమయంలో పేద ప్రజల స్థితిగతులను తెలుసుకొని వారికి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే సంకల్పంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

-సర్పంచ్ నాగరాజ్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సర్పంచ్ కుంటేలి నాగరాజు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు స్నాక్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం ముందుకు వచ్చి, ఈ ఏడాది 34 మందిని కొత్తగా విద్యార్థులను బడిలో చేర్పించామన్నారు. అదేవిధంగా విద్యార్థులకు సాయంత్రం వేళ స్నాక్స్ తో పాటు ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు



ఇద్దరు వాలంటీర్లను నియమించమన్నారు. ప్రాథమిక పాఠశాలలో15 తరగతి విద్యార్థులకు సాయంత్రం ఒక గంట స్టడీఅవర్ తో పాటు స్నాక్స్ అందిస్తామన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని సాయంత్రం ఇంటికి వచ్చే వరకు విద్యార్థులు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎరవెల్లి విజయ్,మాసం బాబు, వంగాల ప్రణీత భూమేష్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్య భాస్కర్, మంజులదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పానీ పూరి విక్రయిస్తే చర్యలు తప్పవు

చందుర్తి / ప్రభాతవార్త



గ్రామాలలో పానీ పూరి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల పంచాయతీ అధికారి(ఎంపీవో) రాజేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో నిర్వహిస్తున్న పానీ పూరి యజమానికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో కెసిఆర్ నగర్‌లో పానీపూరి తిని 19 మంది అస్వస్థకు గురైన ఘటనను గుర్తు చేశారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశానుసారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు పానీ పూరి విక్రయాలను నిషేధించాలని ఆదేశాలు జారీ చేశారు. తినుబండారాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూది మనిషాశ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రభాత వార్త కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన



శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మానుక సత్యం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయని కుటుంబం రాహుల్ గాంధీదేనని పేర్కొన్నారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ భవిష్యత్తులో ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు , చేపూరి గంగాధర్,గొట్టే రుక్మిణి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ పాషా, మాంధాలలింబయ్య,మ్యాకల ప్రభాకర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల రమేష్ రెడ్డి, సర్పంచులు మస్కూరి కాశీరాం, పసుల పోచయ్య, తిరుపతి నాయక్,బొర్ర రవీందర్, నాయకులు ధర్మయ్య, ఉప్పుల గంగయ్య, దర్ర రవి, సదానందం, నాగండ్ల భూమేష్, పాకాల వినయ్ గౌడ్, రవీందర్, కళ్యాణ్, కుమ్మరి దేవదాస్, ఇద్దగిరి నరేష్, లవన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

చందుర్తి జూన్19: ప్రభాతవార్త



చందుర్తి మండలంలోని మూడపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు యాస శ్రీలత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో ఒక కంప్యూటర్‌ను పాఠశాలకు శుక్రవారం అందజేశారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించేందుకు పాఠశాల ముందడుగు వేయడం విశేషం. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు,ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో పాఠశాలకు కంప్యూటర్ వితరణ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ గ్రామ పాఠశాలలోనే విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయురాలు స్వచ్ఛందంగా కంప్యూటర్ కొనుగోలు చేసి పాఠశాలకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్రాథమిక స్థాయి నుంచే కంప్యూటర్ విద్యను అందించడం కాలానుగుణ అవసరమని ఈ దిశగా ఉపాధ్యాయురాలు శ్రీలత చేసిన సేవ ఆదర్శప్రాయమని కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్యా పరంగా మంచి ప్రతిభ కనబరిచినందువల్లే గత సంవత్సరం కంటే అధిక సంఖ్యలో అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, కార్యదర్శి,సంధ్య తదితరులు పాల్గున్నారు.

వైద్య చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన వట్టిమల్ల సంజనకు వైద్య చికిత్స నిమిత్తం రూ: 2 లక్షల 50వేల ఎల్ఓసిని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మంజూరు చేశారు.వైద్యం కోసం ఎల్ఓసి మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సంజన కుటుంబ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొట్టె ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ వార్త

అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మల్లేశం

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడీ రెండవ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు, అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో నూతనంగా నమోదైన చిన్నారులకు గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం అక్షరాభ్యాసం చేయించారు, అలాగే అన్నప్రాసన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకొని కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ సందర్భంగా ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లింగంపల్లి బాబు అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక,న్యాత పద్మ, గసికంటి రేణుక పిల్లల తల్లులు, ఆరోగ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో కొనుగోలు పూర్తి

హర్షం వ్యక్తం చేసిన రైతులు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కొనరావుపేట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం పూర్తయిందని జిల్లా అధికారులు, రైతులు హమాలీ కార్మికుల కృషితో కొనుగోలు పూర్తయిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు పూర్తి చేశామని, రానున్న రోజుల్లో కూడా రైతులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సీఈఓ కేశవులు సింగల్ విండో సిబ్బంది రైతులు, గ్రామస్తులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘం ఎన్నిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం మామిడిపల్లి చేనేత సహకార సంఘం ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గంట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా కొక్కుల నరసయ్య, కోశాధికారిగా లగిచెట్టి బక్కయ్య, కార్యవర్గ సభ్యులుగా అల్లే నరసయ్య, బూర్ల శ్రీధర్, కొక్కుల జ్యోతి, మాదాసు లింగయ్య, కొక్కుల గంగవ్వ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మల్లేశం ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తూ సభ్యులకు ఎల్లవేళలా పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తమ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీ డ్రైనేజీ నీటితో దుర్వాసన

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం

చెరువును తలపిస్తున్న డ్రైనేజ్ వాటర్

డ్రైనేజీ కంపుతో ప్రజల ఇబ్బందులు

పూర్తిస్థాయి కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రజల డిమాండ్

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోనిపన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సింగరేణి ఆర్ అండ్ ఆర్ లద్నాపూర్ ఫ్లాట్స్ వద్ద డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారింది. కాలనీలోని సైడ్ డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోవడం, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు లేకపోవడంతో మురుగు నీరు పన్నూరు గ్రామంలోకి చేరి దుర్వాసన వెదజల్లుతోంది.కాలనీలో నిర్మించిన సైడ్ డ్రైనేజీల నుంచి వచ్చే వ్యర్థ జలాలు పన్నూరు గ్రామంలోని సులభ్ కాంప్లెక్స్ సమీప ప్రాంతంలో గల గృహాల సమీపంలో నిల్వ ఉండి చెరువును తలపించే పరిస్థితి ఏర్పడింది. సింగరేణి సంస్థ కాలనీలో డ్రైనేజీ నిర్మించినప్పటికీ, ఆ నీరు పూర్తిస్థాయిలో వెళ్లేందుకు అవసరమైన ప్రధాన కాలువ నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో ఈ సమస్య నెలకొన్నట్లు స్థానికులు



పేర్కొంటున్నారు.డ్రైనేజీ నీరు గ్రామంలో నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపించడమే కాకుండా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రానున్న వర్షా కాలంలో ఇదే పరిస్థితి కొనసాగితే నీటి నిల్వలు మరింత పెరిగి దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పం దించి ఆర్ అండ్ ఆర్ కాలనీ నుంచి వచ్చే డ్రైనేజీ నీరు స్థానిక వాగు వరకు చేరేలా పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. సింగరేణి అధికారుల నిరక్ష్య వైఖరిని విడనాడి సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామ ప్రజలను దుర్వాసన, ఆరోగ్య సమస్యల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు ఫించన్ అందజేయాలి

స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు ఆకోజు అశోక్ చారి

ముత్తారం తహశీల్దార్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త:

50 సంవత్సరాలు నిండిన స్వర్ణకారులకు ప్రభుత్వం ఫించన్ అందజేయాలని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు ఆకోజు అశోక్ చారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రావుకు స్వర్ణకారుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన



స్వర్ణకారులకు ప్రభుత్వం 5వేల ఫించన్ అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా స్వర్ణకారుల సంక్షేమానికై స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామగిరి సత్యనారాయణ, కోశాధికారి ఆకోజు జగదీశ్వరా చారి, సంఘ సభ్యులు మారుపాక ప్రకాష్, మారుపాక మధూకర్, మారుపాక కర్ణాకర్, పాంచాల దేవేందర్, రామగిరి వీరాచారి, ఈశ్వరోజు చంద్రమోళి, బొజ్జ మహేష్ తదితరులున్నారు.

స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్



మంథని ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వర్ణకార సంఘం కీలకపాత్ర పోషించింది స్వర్ణకారుల సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ను రాష్ట్ర

ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయన ఆర్డీవోను కలిసి స్వర్ణకారుల సమస్యలను వివరిస్తూ ప్రభుత్వం వెంటనే స్వర్ణకారుల సంఘం కార్పొరేషన్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారుల వృత్తిదారులకు గీత, నేత కార్మికులకు ఇచ్చే విధంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర స్వర్ణకార సంఘం ఆదేశాల మేరకు ఆర్డీవోకు ఎమ్మార్పో కు వినతి పత్రం అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, జిల్లా నాయకులు పూసల బాలాజీ, గుండోజు ప్రవీణ్, సిరికొండ నాగన్న, కందుకూరి రామ్మూర్తి, ముగాలా చంద్రశేఖర్, బొల్లంపల్లి లక్ష్మణ్, సిరికొండ శివమణి తోపాటు స్వర్ణకార సంగం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

-అక్షరాభ్యాసంలో సర్పంచ్ శారద

రామగిరి ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శారద చేతుల మీదుగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శారద మాట్లాడుతూ ప్రైవేట్



సెక్రటరీ ఆకుల అజయ్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రాజేంద్రప్రసాద్, కోశాధికారి రవికుమార్ తోపాటు కార్యవర్గ సభ్యులు సతీష్ కుమార్, నరేష్,అజయ్,రాజు, వేణు,అనిల్ కుమార్, సాయికిరణ్,వినోద్ కుమార్, రవి, విజయభాస్కర్,రామ్మూర్తి, మహేష్,సునీల్, కపిల్, రవికుమార్, జగదీశ్వర్, రాకేష్, శ్రీను,గౌస్, రాజేందర్,సంపత్, దినేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందుతా యని, అలాగే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరళ,వేణుగోపాల్ మరియు ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంథని వార్త



దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఎంపిసి, బైపిసి, సిఈసి, ఏసిఈ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం నుండి సంప్రదాయ ఎంఈసి గ్రూప్ స్థానంలో ఏసిఈ (అకౌంట్స్, కామర్స్, ఎకనామిక్స్) గ్రూప్ ప్రవేశపెట్టినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, నాణ్యమైన విద్య, ఉత్తమ ఫలితాలు తమ కళాశాల ప్రత్యేకతలన్నారు. బాలికలకు 9వ తరగతి నుండి హాస్టల్ వసతి, డే స్కాలర్స్ కోసం మంథని, ఓడేడు, గోదావరిఖని లాంటి దూర ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదని తెలిపారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున ఆసక్తి గల విద్యార్థులు వెంటనే పాఠశాలకు వచ్చి పదో తరగతి టీసీ, స్టడీ సర్టిఫికేట్, మార్కుల మెమో జిరాక్స్ ప్రతులను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సందేహాల ఉంటే పాఠశాల కంప్యూటర్ ఆపరేటర్ కోటేశ్వర్ 9640234058, ప్రిన్సిపాల్ 9885354200 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

ఉపాధ్యాయుల ఔదార్యం.. విద్యార్థికి ఆపరేషన్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం రాంనగర్ (సెంటినరీ కాలనీ) ప్రభుత్వ పాఠశాల 2వ తరగతి విద్యార్థిని రెవెల్లీ భానుశ్రీ (7) కు కాలు ఆపరేషన్ చేయించి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలిచారు. గోడ మీద నుండి చిన్నారి భానుశ్రీ పడగా కాలు, పాదం నుజ్జు నుజ్జు అయ్యింది.దీంతో ఫైనల్ ఆపరేషన్ కు హెచ్ఎం మారపల్లి ఈశ్వరమ్మ, ఇక్కడ గతంలో పని చేసిన ఉపాధ్యాయురాలు మోత్కురి సుభాషిణి(మొగల్ పహాడ్) లు తోటి ఉపాధ్యాయుల సహకారం తో రూ.95,100 లు జమచేసి ఆపరేషన్ చేయించారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, పాఠశాల హెచ్ఎం మారపల్లి ఈశ్వరమ్మ చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్,పున్నం మణి తేజ, అల్లి రమేష్, కార్యదర్శి గంగుల సంతోష్, మాజీ వార్డు సభ్యుడు బొంగరాల రవి లు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని జిల్లెల్లపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ గడ్డం రాజేశం ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ జన్నె శ్రీవాణి ప్రవీణ్‌లు సౌండ్ బాక్స్‌ను అందజేశారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయునికి ఈ సౌండ్ బాక్స్ అప్పగించారు. వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ సౌండ్ బాక్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యుడు సిద్ద సమ్మయ్య, జిల్లెల్లపల్లి న్యూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, గ్రామ పెద్దలు జన్నె గంగారాం, జన్నె రామ చంద్రయ్య, జన్నె అశోక్ తదితరులున్నారు.

దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసింది

రాష్ట్ర మంత్రి లక్ష్మ ణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ నేత ,లోకసభ ప్రతిపక్ష నాయకులైన రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్ని ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి లక్ష్మ ణ్ కుమార్ స్థానిక నంది విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని, అందుకు దేశ ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మ ణ్,అప్పం తిరుపతి, సీపతి సత్యనారాయణ, సంగనభట్ల నరేందర్, చిటన్నోజు రమేష్, నేదునూరి శ్రీధర్ ,గుడ్ల రవీందర్,స్తంభం కాడి గణేష్,గాజు సాగర్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలి

-సర్పంచ్ నల్ల నీరజ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఐదేండ్ల లోపు చిన్నారులందరిని అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు పాతపాటలతో కూడిన నాణ్యమైన భోదనను అందిస్తుందన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించి అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జానకి, ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, అంగన్వాడి టీచర్లు చెన్నాడి హరిప్రియ, భోజన ఆనంత లక్ష్మి , కనుకుంట్ల జలజ, బోండ్ల పద్మ, నక్క విజయ, జనప జమున, స్థానిక వార్డు సభ్యులు ఎరవేని రాహుల్, ఆయాలు పాల్గొన్నారు.

మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇనగంటి ప్రేమ్ సాగర్ అధ్యక్షతన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోరుతుపవనాల సంసిద్ధత, జూన్ 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం, జూన్ 16 నుంచి జూలై 31 వరకు చేపట్టనున్న డయేరియా నివారణ కార్యక్రమం, జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇనగంటి ప్రేమ్ సాగర్ అధికారులకు సూచించారు. సమావేశంలో మండల తహశీల్దార్ నిజాముద్దీన్, ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నరేష్, విద్యుత్ శాఖ ఏఈ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):

గొల్లపల్లి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 202627 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ సీఈసీ విభాగంలో అతిథి అధ్యాపకుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రత్యేక అధికారి పద్మ తెలిపారు. కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత మాధ్యమాలల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) పూర్తి చేసి, బి.ఎడ్ అర్హత తో అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలు, ఇతర ధృవీకరణ పత్రాల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులను జతచేసి నేరుగా గొల్లపల్లిలోని కేజీబీవీ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు.దరఖాస్తులను జూన్ 20 నుండి జూన్ 22, 2026 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8328091819 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సమాజ భాగస్వామ్యంతో బడులు బలోపేతం



బుగ్గారం ప్రభాతవార్త: సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ బడులు బలోపేతం అవుతాయని ఎంపీడీవో సుమంత్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బుగ్గారం , శకల్ల ప్రాథమిక పాఠశాలలో పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులచే సరస్వతి పూజ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభించిందని అన్నారు. మండలంలో ఈ విద్యా సంవత్సరం చిన్నాపూర్, వెలుగొండ, శకల్ల, గంగాపూర్ గ్రామాలకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వ రమేష్, ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్య. ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, రాజశేఖర్, శ్రీలత, సంపత్, సి ఆర్ పి పురుషోత్తం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాలిపెల్లి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ అప్పర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, పెగడపెల్లి:మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కడారి తిరుపతి ఆధ్వర్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు వెల్మ బలరాం రెడ్డి, చాట్ల విజయభాస్కర్, తడగొండ తిరుపతి, వెంకటరమణ, జలపతి, దీకొండ మహేందర్, అంజయ్య, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మపురి వార్త

ఇందిరమ్మ గృహం నిరుపేదలకు వరం

ధర్మపురి,ప్రభాతవార్త



ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహం ఒక వరం లాంటిదని ధర్మపురి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాసరపు బాలగౌడ్ అన్నారు. మండ లంలోని నేరెళ్ల గ్రామంలో దావనపల్లి రాధ అనే మహిళ కుటుంబం నూత నంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని శుక్రవారం వార్డు సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ షేర్ల రాజేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పరుశురాం,రాజన్న, వార్డు సభ్యులు శంకర్, రాజన్న,రాకేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రభాతవార్త, పెగడపల్లి:



నంచర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను మధ్యాహ్న భోజనం ఎలా ఉంటున్నాయని అడిగి తెలుసుకొని నాణ్యమైన, రుచికరమైన భోజనమును విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

కొడుకును సర్కార్ బడిలో చేర్పించిన సర్పంచ్

బుగ్గారం ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామ సర్పంచ్ పంచతి ధర్మరాజు తన కుమారుడిని శుక్రవారం సర్కారు బడిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. కాగా సర్పంచ్ కుమారుడు శ్రేయాన్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో తన కొడుకును ప్రభుత్వ బడిలో చేర్పించినట్లు తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడికే పంపించాలని కోరారు. ప్రభుత్వ బడిని బతికించుకునేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జల విజయ్, ప్రధానోపాధ్యాయురాలు హేమలత, హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



రెవెన్యూ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందించాలి

-భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

-సాదా బైనామా, రీసర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి

-రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి

-రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని,సాదా బైనామా, రీసర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని,రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదా బైనామా, నాన్‌కడాస్ట్రల్ గ్రామాల రీసర్వే, నక్షా కార్యక్రమం తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.జగిత్యాల కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. లోకేష్ కుమార్, ఐఏఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో కొనసాగుతున్న నాన్‌కడాస్ట్రల్ గ్రామాల రీసర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఎడి కిషన్ ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,మున్సిపల్ కమిషనర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌ను అధునాతనంగా తీర్చిదిద్దాలి

-పోటీ పరీక్షల అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

-వారంలోగా భవనానికి మరమ్మత్తులు నిర్వహించాలి

-కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



ఎస్సీ స్టడీ సర్కిల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గదులు కలియ తిరుగుతూ పరిసరాలు పరిశీలించారు. ప్రస్తుత వసతుల గురించి గురించి సోషల్ వెల్ఫేర్ ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ తిరుపతిరావును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాల న్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో వారు చదువుకునేలా రీడింగ్ రూమ్ సిద్ధం చేయాలన్నారు. తాగునీరు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్టోర్ రూమ్ లో ఉన్న వస్తువులను ఖాళీ చేయించాలని.. వారంలోగా భవనానికి అవసరమైన మరమ్మత్తులు చేయించాలని టీజీ డబ్ల్యూ ఐడీఎస్ అధికారులను ఆదేశించారు. ఆన్ లైన్ పరీక్ష నిర్వహించేలా కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను కుటుంబ సభ్యులుగా భావించాలి

-పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

-వార్షిక తనిఖీలలో భాగంగా

పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్ తనిఖీ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులను కుటుంబ సభ్యులుగా భావించాలి అని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు వార్షిక తనిఖీలలో భాగంగా పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డికి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ముఖ్యంగా రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో ఎలా వ్యవహరిస్తున్నారు, వారి సమస్యలను ఎలా స్వీకరిస్తున్నారు, ఫిర్యాదుల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి ఆత్మీయత కలిగేలా, కుటుంబ సభ్యులుగా భావించి మర్యాదపూర్వకంగా సేవలందించాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. అనంతరం రిసెప్షన్ రికార్డులతో పాటు ఇతర స్టేషన్ రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిర్యాదు నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళలకు సంబంధించిన కేసుల వివరాలను తెలుసుకుని వాటి దర్యాప్తు పురోగతిని సమీక్షి ంచారు. మహిళా బాధితులకు న్యాయం జరిగేలా కేసుల విచారణను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి సమస్యలను ఓపికగా విని ఇరు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యకు పరిష్కారం చూపుతామని భరోసా కల్పించాలని అన్నారు.మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే కుటుంబ కలహాలకు సంబంధించిన కేసులు, కౌన్సెలింగ్‌కు వచ్చే కేసులలో భార్యాభర్తల మధ్య విభేదాలు ఉన్నట్లయితే విడిపోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించాలని సూచించారు. సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని, చిన్న చిన్న సమస్యలకే తొందరపడి విడిపోవద్దని, కోర్టుల చుట్టూ తిరుగుతూ అన్ని విధాలా నష్టపోతున్న విషయాన్ని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకుంటే జీవితం సుఖమయంగా ఉంటుందని, కౌన్సెలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, మహిళా ఎస్ఐ రాజమణి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా ప్రత్యేక కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో జ్యేష్ఠ మాస పంచమి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, ముడుపుల సమర్పణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన చేసి, లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి, భక్తిశ్రద్ధలతో ముడుపులు కట్టారు. కుంకుమ పూజల అనంతరం మహిళలకు లక్కీ డిప్ నిర్వహించి, ఒకరిని ఎంపిక చేశారు. విజేతగా నిలిచిన సదరు మహిళకు ఆలయ పూజారి ఆశీర్వచనములతో అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, తాంబూలాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, అర్చకులు శ్రీహరి, మహిళా సభ్యులు వొడ్నాల లత, రేణుక, విద్యాశ్రీ, లాస్య, దివ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ఆవిష్కరణ చేయడం నాఅదృష్టం

-అరువు కాటకాలు రాకుండాకాపాడాలి

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





విగ్రహావిష్కరణ చేయడం నా అదృష్టమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారుపొలాసలో ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో సహస్ర లింగాల దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి తో పాటు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు కరువు కాటకాలు రాకుండా చూడాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి, జగిత్యాల మున్సి పల్ మాజీ చైర్మన్ నాగభూషణం కి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జగిత్యాల మున్సి పల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ఆడువాల జ్యోతి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్ వో సి అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే

రామడుగు, ప్రభాతవార్త



మండలం లోని గుండి గ్రామానికి చెందిన ఎండి చాంద్ కూతురు నేహా కు చికిత్స కొరకు 5 లక్షల రూపాయల ఎల్ఓసిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం అందజేశారు. చాంద్ కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం , పాలకవర్గం, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు రంగు రాములు ఎమ్మెల్యేకు, రామడుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

మల్యాల లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్ వాడి పాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నూతనంగా అంగన్వాడీ కేంద్రాల్లో చేరే చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహించారు, ఈ సందర్భంగా 25 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసాలు తోపాటు, అంగన్వాడి నుండి ప్రైమరీ స్కూల్ కు ఒకటవ తరగతిలో ప్రవేశానికి నలుగురు విద్యార్థులకు విద్యారంబు సర్టిఫికెట్లను కూడా అందజేశారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయ,సిడిపిఓ వీరలక్ష్మి, ఉపసర్పంచ్ వినయ్, పంచాయతీ వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి, గాండ్ల జ్యోతి, తో పాటు సూపర్వైజర్లు శారద, షమీం సుల్తానా, అంగన్వాడి టీచర్లు,ఐకెపి వివో లు పాల్గొన్నారు,

కొండగట్టు అంజన్న ఆలయంలో నూతన చిత్ర బృందం ప్రత్యేక పూజలు

మల్యాల/ ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం నూతన చిత్ర బృందం ప్రత్యేక పూజలు నిర్వహించింది. తమ కొత్త సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా సినీ నటుడు రమణారెడ్డి, చిత్ర నిర్మాత రాజేష్ సవరవు, రచయితదర్శకుడు క్రాంతి సకినాల స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. కాగా,నూతన చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పూజ కార్యక్రమాన్ని స్వామివారి ముందు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాజేష్ సవరవు మాట్లాడుతూ, కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టే ముందు కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో టెంపుల్ సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తో పాటుగా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు,



ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేరితే ఇంటి నీటి పన్ను కానుక

మల్యాల /ప్రభాత వార్త



మల్యాల మండలం నూకపల్లి లో ఈ విద్యా సంవత్సరం మంజూరు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులు చేరితే, వారి ఇంటి పన్ను తో పాటు నీటి పన్ను కూడా గ్రామపంచాయతీ భరిస్తుందని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ ప్రకటించారు, శుక్రవారం ఈ మేరకు గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎంఈఓ జయసింహారావు తో కలిసి ప్రారంభించారు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించినట్లయితే ఈ కానుకను అందజేయనున్నట్లు అట్టి పనులను పంచాయతీ భరిస్తుందని పాలకవర్గం ఆమోదం కూడా చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం తీర్మానం జిల్లాకే ఆదర్శం అన్నారు, నాయకులు నుల్గొండ సురేష్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, వార్డు సభ్యులు పాల్గొన్నారు

మల్యాల లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన దినోత్సవం

మల్యాల/ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల, ముత్యంపేట ఉప సర్పంచ్లు కటకం వినయ్ , కందిరి ముత్యంరెడ్డి, పార్టీ నాయకులు మ్యాక లక్ష్మణ్, పంచాయతీ వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి, తోపాటు ప్రకాష్ రెడ్డి, హరినాథ్, వెంకటేష్ నరేష్ , పృథ్వి, బన్నీ, నరేష్, వినయ్ పాల్గొన్నారు,

బిఎల్ ఓ ల శిక్షణ కు హాజరై న అడిషనల్ కలెక్టర్....

రామడుగు, ప్రభాతవార్త

ఎలక్షన్ కమీషన్ ఆదేశముల క్రమము ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగముగా 27చొప్పదండి శాసన సభ నియోజకవర్గము పరిధిలోని రామడుగు మండలము నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు బూత్ స్థాయి అధికారులకు, సూపర్ వైజర్ లకు శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమునకు అదనపు కలెక్టరు కరీంనగర్ అశ్విని తానాజీ వాకడే హాజరై నారు. ఈ కారక్రములో యం. అరుణ్ కుమార్, తహశీల్దారు ఇంచార్జీ, గిర్దావార్లు, గ్రామ పాలన అధికారులు, మాస్టర్ ట్రైనర్స్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



పార్టీ పటిష్టతకై అహర్నిశలు కృషి చేయాలి

డి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే, డి సి సి అధ్యక్షులు మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డి సి సి జిల్లా ఉపాధ్యక్షునీగా గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన పురుమాళ్ల మనోహర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మెరకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మనోహర్ కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మా ప్రియతమ నాయకుడు డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యంకి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

దేశం కోసం పాటుపడుతున్న ప్రధాని మోదీ

బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి

పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)



దేశంకోసం, ధర్మంకోసం పాటుపడుతున్న మహానేత దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఒక ప్రకటనలో అన్నారు.దేశ ప్రధాని మోదీ దేశం కోసం ధర్మం కోసం దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని రానున్న రోజుల్లో దేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలే దేశాభివృద్ధికి అభివృద్ధికి నిదర్శనం కానున్నాయని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే సమర్థవంతమైన నాయకుడు అవసరమని, ఆ నాయకుడు నరేంద్రమోదీ మన దేశ ప్రధాని కావడం ప్రజా అదృష్టమని పేర్కొన్నారు. దేశాభివృద్ధికై పీఎం మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధి, నూతనంగా రైల్వే లైన్లు ఏర్పాటు,ప్రధాన మంత్రి స్కీమ్స్ బేటి బచావో బేటి పడావో, గరీబ్ కళ్యాణ్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకం, సడక్ సమృద్ధి యోజన, మత్స్య సంపద యోజన పథకం విశ్వకర్మ యోజన పథకం వంటి అనేక రకాల కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.

సీనియర్ ఎమ్మెల్యే మాట్లాడే తీరు ఇదేనా?

పరకాల జూన్ 19 (ప్రభాత వార్త)రాజకీయాల్లో 40 ఏళ్ల సీనియారిటీ ఉందని చెప్పుకునే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.. మహిళలకు మేలు జరుగుతుంటే కడుపు మంటతో మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనమని బిఆర్ఎస్ నాయకుడు కొక్కిరాల రాకేష్ రావు అన్నారు.వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై రేవూరి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రాకేష్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఒక సీనియర్ నాయకుడు ఇలానేనా మాట్లాడేది అని రాకేష్ రావు ప్రశ్నించారు. సీనియారిటీ కేవలం మాటలకేనా, చేతల్లో లేదా అని నిలదీశారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి, తమ సొంత కాళ్లపై తాము నిలబడాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని.పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడమే కాకుండా, వారికి ఉచితంగా కుట్టు మిషన్లను కూడా అందిస్తూ వారి బ్రతుకు తెరువుకు మార్గం చూపుతున్నారని తెలిపారు.తాము అధికారంలో, ప్రభుత్వంలో ఉండి కూడా మహిళలకు ఇలాంటి మేలు చేయలేని రేవూరి ప్రకాష్ రెడ్డి.. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వచ్ఛందంగా చేస్తుంటే చూసి తట్టుకోలేక కడుపు మంటతో మాట్లాడుతున్నారని.ప్రజల్లో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే రేవూరి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, ఇకనైనా బురదజల్లడం మాని మహిళల అభ్యున్నతికి ఏం చేయాలో ఆలోచించాలని రాకేష్ రావు హితవు పలికారు.



ఇల్లందుకుంటలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



హుజూరాబాద్ నియోజకవర్గం ఇల్లందుకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, పేద మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి, సామాన్య ప్రజల గొంతుకగా నిలిచారని కొనియాడారు. యువతలో చైతన్యం నింపుతూ, దేశ భవిష్యత్తు కోసం కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తూ, సమాన అవకాశాలు కలిగిన భారతదేశ నిర్మాణమే తన లక్ష్యమని రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో స్పష్టం చేశారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయంగా నిలుస్తోందని నాయకులు తెలిపారు. ఈ శుభ సందర్భంగా రాహుల్ గాంధీ భగవంతుడు ఆయురారోగ్యాలు, ఆనందం ప్రసాదించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల రామకృష్ణ, పెద్ది శివకుమార్, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, గుత్తికొండ రవికుమార్, ఎండి అజ్గర్ పాషా, మీస రాజయ్య, బైరెడ్డి కొండారెడ్డి, మర్రి వీరారెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, ఆకుల రాము, మిట్ట మోహన్ రావు, భోగం సాయిరా, జిల్లెల సందీప్‌రెడ్డి, కారింగుల రాజేందర్, గోలి కిరణ్, గొడిశాల పరమేశ్వర్, సింగిరెడ్డి గోపాలరెడ్డి, గొడుగు మానస, భోగం పృథ్వీరాజ్, ఆరే రమేశ్‌రెడ్డి, గూడెపు ఓదేలు, మారపల్లి వేణు, రేణికుంట్ల రవీందర్, ధార నరేష్, జక్కు కుమారస్వామి, మారపల్లి వంశీ, జిల్లెల జలేందర్ రెడ్డి, దాసరి తిరుపతి రెడ్డి, మడిపల్లి కుమార్, తోట రాజు, బోయిని విష్ణు, బూర్గుల రాజు, తెప్ప విజయ్, భోగం రాజేందర్, కాశమల్ల సతీష్, భోగం చిరంజీవి, వంతడుపుల రాజు, పోడేటి కుమార్, కాటిపల్లి రాజేశ్వర్ రెడ్డి, కరింగుల రాకేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు, ఐఎన్‌టీయూసీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రామగిరి మండలాధ్యక్షుడు రొడ్డ బాబు ఆధ్వర్యంలో రత్నాపూర్ లో గల బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని మాట్లాడారు. సెంటినరీ కాలనీ టౌన్ శ్రీపాద భవన్‌లో ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, యువతకు స్ఫూర్తిదాయక నాయకుడు, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజానాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్, మైదం వరప్రసాద్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, చింతపట్ల నాగరాజు, కండే పోశం, బండారి సదానందం, మోత్కూరి అవినాష్ గౌడ్, ఉడుత శంకర్ యాదవ్, పరంకుశం శ్రీనివాస చారి, సిరిమల్లె తిరుమల్ పటేల్, ముమ్మడి రఘు, మార్కొండ సంతోష్ గౌడ్, గొడిసెల సంతోష్, కన్నూరి శ్రీకాంత్, ముక్కెర సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై రవాణా శాఖ అవగాహన కార్యక్రమం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండల కేంద్రంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలు,కళాశాలలు ప్రారంభమైన సందర్భంగా స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు చేపట్టిన రవాణా శాఖ అధికారులు, విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.స్కూల్ బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులకు వాహనాల్లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాల (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్) వినియోగ విధానం, అత్యవసర ద్వారాల ద్వారా సురక్షితంగా బయటకు వెళ్లే పద్ధతులపై ప్రత్యక్షంగా ప్రదర్శన నిర్వహించారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతోనే ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ వినియోగాన్ని ప్రదర్శింపజేసి అవగాహన కల్పించారు.రవాణా శాఖ,అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు విశేషంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి దేవునూరి శ్రీనివాస్,మోటారు వాహనాల తనిఖీ అధికారి గంధం వంశీధర్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, ఫైర్ సబ్ ఇన్‌స్పెక్టర్ నర్మెట నరేందర్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.విద్యార్థుల భద్రతే లక్ష్యంగా స్కూల్ బస్సుల తనిఖీలు, ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి అని జిల్లా రవాణా శాఖ అధికారులు తెలిపారు.

పీరీల వద్ద అన్నదానం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన పీరీల వద్ద శుక్రవారం అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులందరు కలిసి అన్నదానంను ఏర్పాటు చేశారు. కుల, మతాలకు అతీతంగా జరిగిన అన్నదానంకు భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపిపీరావు, ముజావర్, షైక్ ఫజిల్, స్థానిక నాయకులు కండె గట్టయ్య, సందవేన కుమార్, మండలి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పానీ పూరి తిని అస్వస్థతకు గురైన పిల్లలు,పెద్దలు క్షేమం

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ -మెరుగైన వైద్యం అందించాలి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



పానీ పూరి తిని అస్వస్థతకు గురైన పిల్లలు, పెద్దలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పానీపూరి తిని దాదాపు 30 మంది పిల్లలు, తొమ్మిది మంది పెద్దలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సందర్భంగా వారిని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరామర్శించారు వారందరినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వివరాలు సేకరించారు. వీరిలో 8 మంది డిశ్చార్జ్ అయ్యారని వైద్యులు తెలిపారు. మిగతా వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. స్థానికంగా చికిత్స పొందుతున్న అందరి ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారని ఎప్పటికప్పుడు వివరాలు చేరవేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం పటిష్టచర్యలు తీసుకుంటుందని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఆహారపదార్థాలు విక్రయ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తామని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పానీపూరి విక్రయించి పలువురు అస్వస్థతకు కారణమైన నిర్వాహకుడి పై ఇప్పటికి కేసు నమోదు చేశామని ఆయనపై చర్యలు తీసుకుంటున్నాను స్పష్టం చేశారు. పిల్లలందరూ త్వరగా కోలుకుంటున్నారని త్వరలోనే పాఠశాలలకు తిరిగి వెళ్తారని పేర్కొన్నారు. ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు సిబ్బందిని ప్రభుత్వ విప్ అభినందించారు. జిల్లాలో గత రబీ సీజన్ కంటే ఈ ఏడాది లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేశామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అనుకూల పరిస్థితులతో జిల్లాలో ధాన్యం దిగుబడి గతంలో కంటే చాలా పెరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

చెంచు కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

నాణ్యతా ప్రమాణాలతో తహసీల్దార్ భవన నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం మండల పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆకస్మిక తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త: సంచార జీవులైన చెంచు కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. వారికి అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ముత్తారం మండలంలోని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. పారుపల్లి గ్రామంలో చెంచుల నివాస గృహాలను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను, దర్యాపూర్ మోడల్ స్కూల్‌ను ఆయన పరిశీలించారు. పారుపల్లి గ్రామంలోని సంచార జీవులైన 15 చెంచు కుటుంబాల వారికి అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, అర్హులైన వారికి పెన్షన్లు ఇటీవల కలెక్టర్ చొరవతో అధికారులు అందించారు. పారుపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు అడ్మిషన్లు అందించారు. అర్హులైన చెంచు కుటుంబాలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా షెడ్ల నిర్మాణం పూర్తి చేశారు. చెంచు కుటుంబాల కోసం ఇప్పటికే నిర్మించిన 10 గృహాలను పరిశీలించిన కలెక్టర్, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి జూలై 31 నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని లెవెలింగ్ చేసి విద్యా అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో సురేష్, ఏఈలు, డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని కేంద్రంలో ప్రత్యేకంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు.చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి,అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుమలత మల్లేష్,ఉపసర్పంచ్ ప్రేమనాథ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.చిన్ననాటి నుంచే పిల్లలకు అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని,తల్లులందరూ తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకే పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్, అంగన్వాడీ టీచర్ సరిత,గ్రామ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సంఘ భవన నిధుల కోసం ఎమ్మెల్యేకు చలిగల్ మాదిగ యువజన సంఘం వినతిపత్రం



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామ మాదిగ యువజన సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని మాదిగ యువజన సంక్షేమ సంఘం భవన అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు.భవన ప్రగతికి నిధుల ఆవశ్యకతను సంఘ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,ఆయన సానుకూలంగా స్పందించారు. దళితవాడల సమగ్ర వికాసానికి,యువజన సంఘాల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భవన అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని నిధుల సాధన కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి,ప్రముఖ నాయకులు అబ్బూరి మల్లేశం గౌడ్,పులిశెట్టి శ్రీనివాస్,నలువల సురేష్, నరేష్‌లతో పాటు చలిగల్ గ్రామ మాదిగ యువజన సంక్షేమ సంఘం సభ్యులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీకర ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త.



జిల్లా కేంద్రంలోని శ్రీకర ఆసుపత్రిలో అరుదైన చికిత్స ను శుక్రవారం వైద్యులు విజయ వంతంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణానికి చెందిన ఓ మహిళ తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ కాగా అన్ని పరీక్షలు చేసి కడుపులో ఏడు కిలోలకు పైగా కణతి ఉందని డాక్టర్లు నిద్దరించారు. అనం తరం శస్త్ర చికిత్స నిపుణులు డా.శ్రీకాంత్ ,స్త్రీల వైద్య నిపుణురాలు నాగమణి సర్జరీ చేసి కణతిని తొలగించారు. ఇంత పెద్ద పరిమాణంలో కణతులు చాలా అరుదుగా ఉంటాయని సదరు వైద్యులు పేర్కొన్నారు.

జగిత్యాల రూరల్ రెవెన్యూ అధికారులకు ప్రజాప్రతినిధుల ఘన సత్కారం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్,నాయబ్ తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన చిట్యాల భూమయ్యలను శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు,సహకార సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధికారులకు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.అనంతరం మండలంలో ప్రజాసమస్యల పరిష్కారానికి, రెవెన్యూ సేవల విస్తరణకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సహకార సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,అంతర్గాం సర్పంచ్ నోముల రమ్యశేఖర్ రెడ్డి,సింగరావుపేట సర్పంచ్ కిష్టయ్య,మోరపల్లి గ్రామ ఉపసర్పంచ్ గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా యాప్‌లో ఎరువుల బుకింగ్

జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఖిఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ఖి జగిత్యాల జిల్లాలో విజయవంతం అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు.గతంలో అమలవుతోంది.ఈ నూతన సాంకేతిక విధానం ద్వారా జిల్లాలో యూరియా పంపిణీ ప్రక్రియ సులభతరమవ్వడమే కాకుండా,పారదర్శకతకు పెద్దపీట వేసినట్లయిందని .గతంలో ఎరువుల కోసం గంటల తరబడి క్యూ లైన్లలో నిల్చోవాల్సిన పరిస్థితి ఉండేదని,అయితే ఈ యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతుల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 15,557 మంది రైతులు యాప్ ద్వారా తమకు కావలసిన యూరియాను ముందస్తుగా రిజిస్టర్ చేసుకున్నారు.మొత్తం 48,227 యూరియా బస్తాల బుకింగ్స్ నమోదు కాగా,అందులో 31,095 బస్తాలను రైతులు తమకు కేటాయించిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా కొనుగోలు చేశారు.రైతులు తమ స్మార్ట్‌ఫోన్ల ద్వారానే సులభంగా బుక్ చేసుకునే సదుపాయం ఉండటంతో సమయం ఆదా అవుతోందని,బ్లాక్ మార్కెట్ దందాకు అడ్డుకట్ట పడిందని వ్యవసాయ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.కాగా,వానాకాలం సాగు ముమ్మరవుతున్న నేపథ్యంలో జిల్లాలో యూరియా కొరత ఏర్పడుతుందేమోనన్న అనుమానాలను అధికారులు పటాపంచలు చేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విక్రయ కేంద్రాలలో 93,912 యూరియా బస్తాల నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని, అన్నదాతలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని జిల్లా వ్యవసాయ అధికారి ఈ సందర్భంగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఉపసంహరించుకోవాలి విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాల మూసివేత నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఉపసంహరించుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక వలస సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారురాష్ట్ర అధ్యక్షులు బాలల విజ్ఞప్తి.. జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలను మూసివేసి పాఠశాల సంఖ్యను నాలుగు వేలకు కుదిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన అంశాన్ని తీవ్రంగా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ నుండి ఖండిస్తున్నట్లు బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నట్టు ఆయన తెలిపారు విద్యార్థులకు దగ్గరలో పాఠశాల ఉండే విధంగా ఉండాలని విద్యా హక్కు చట్టం 2009 లో ప్రాథమిక హక్కుల్లో పొందుపరిచారని కానీ ముఖ్యమంత్రివర్యులు నిర్ణయం గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన విద్యార్థుల ప్రాథమిక విద్య హక్కును కాలా రాసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సమగ్ర అభివృద్ధి

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో

ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 3 నుంచి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యాబోధన అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు. చిన్న వయస్సు లోనే పిల్లల్లో అభ్యాస నైపుణ్యాలు, సామాజిక అవగాహన, శారీరక దృఢత్వం పెంపొందించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి తల్లి తన బిడ్డ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఉమ, అంజలి, జ్యోతి పాల్గొని తల్లిదండ్రులకు అంగన్వాడి సేవల ప్రాముఖ్యతను వివరించారు.

వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వెనకబడ్డ విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అన్నారు ఈరోజు స్థానిక ఓల్డ్ హై స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసి పదవ తరగతి లో విద్యార్థులతో కూర్చొని ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులను పుస్తక పఠనం చేయించారు.మొత్తం విద్యార్థుల సంఖ్య లో ఈ రోజు హాజరు అడిగి తెలుసుకొని, 100!! హాజరు పైన దృష్టి పెట్టాలని సూచించారు.గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు తహసిల్దార్ రామ్మోహన్ మండల విద్యాధికారి చంద్రకళ అకాడమిక్ మానేటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

నేడు పొలాస పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

పొలాస విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని పొలాస ఏఏఈ బి. సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.33/11 కేవీ కల్లెడ,లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్లలో అత్యవసర నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పనుల నిమిత్తం శనివారం మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.కల్లెడ సబ్‌స్టేషన్ పరిధిలోని కల్లెడ, తక్కలపల్లి,సోమనపల్లి,సంగంపల్లి,హబ్బిపూర్, గుట్రాజపల్లి అనంతరం గ్రామాల్లోనూ అలాగే లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్, జాబితాపూర్,ధర్మారం,తిమ్మాపూర్ గ్రామాలలో ఈ కోత విధిస్తున్నట్లు వివరించారు.విద్యుత్ లైన్ల మరమ్మతు పనులకు వినియోగదారులు,ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

మానవాళి మనుగడకు మొక్కలు దోహదపడుతాయి....విద్యాధికారి.

వీణవంక, ప్రభాత వార్త:

మొక్కలు నాటడం మానవాళి మనుగడకు ఎంతో ఉపయోగపడుతాయని మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి, సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య లు అన్నారు.వీణవంక మండలము బేతిగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమములో భాగంగ పర్యావరణాన్ని కాపాడేందుకు మండల విద్యాధికారి నీ ,గ్రామ సర్పంచ్ సారమ్మ, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు ప్రస్తుతం వాతావరణ సమతుల్యత పెరిగి ఉష్ణోగ్రత పెరిగిపోయాయని,ఈ మొక్కలు నాటడం ద్వారా అవి పెరిగి వృక్షాలు గా మారి భావితరాలకు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శాతవాహనలో పుస్తకావిష్కరణ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "బిజినెస్ రీసెర్చ్ మెథడాలజీ" పుస్తకాన్ని వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ పరిపాలన భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, పుస్తక ప్రధాన రచయిత వాణిజ్యశాఖాధిపతి, ఓఎస్డీటు విసి డా.డి. హరికాంత్ , సహ రచయిత వాణిజ్య శాఖ పరిశోధక విద్యార్థి, గోదావరిఖని పీజీ కళాశాల



అధ్యాపకుడు అనిల్ బోనాలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధన పద్ధతులపై విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఈ పుస్తకం రూపొందించడం అభినందనీయమన్నారు. పరిశోధన రంగంలో నాణ్యత పెంపొందించడానికి ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు .రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో అకాడమిక్ ప్రచురణలు రావడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని అన్నారు. రచయితలు భవిష్యత్తులో మరిన్ని పరిశోధనాత్మక గ్రంథాలు వెలువరించాలని ఆకాంక్షి ంచారు.డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా. బి. పరశురాములు, డా. మనోజ్ కుమార్, కిషన్, తదితరులు పాల్గొని రచయితలను అభినందించారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి - ఇందిరానగర్ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం కోసమే కాకుండా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ఎన్నో యోగ్యమైన పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుంచిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే వేదికపై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సంబరాల్లో గ్రామ ఉప సర్పంచ్ జడల అశోక్, మాజీ ఎంపీటీసీ గద్దల లలిత జయరాజు, మాజీ ఉప సర్పంచ్ విద్యాసాగరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల విజయ్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు లావణ్య, కన్నెబోయిన మహేందర్, అరకుటు విష్ణు, సతీష్, తిరుపతి, కంది నరసింహారెడ్డి, కాల్వ సాంబశివరెడ్డి, రైతు నారాయణ, ఇనుముల రవీందర్, రాజు, ధనలక్ష్మి, సరిత, రాణి, స్వరూపలతో పాటు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



వైభవంగా శ్రీ మహాశక్తి దేవాలయ వార్షికోత్సవం

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

నగరంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ 16వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి ,, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి పర్యవేక్షణలో జరిగిన ఉత్సవాలకు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 4.30 గంటలకు శ్రీ లక్ష్మీ ,, గణపతి స్వామి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి ,, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు, అనంతనాగేంద్ర స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వస్తిపుణ్యాహవాచనం, గణపతి పూజ, అఖండ దీపారాధన, సర్వతోభద్ర మండల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణార్థం లక్ష్మీ ,, గణపతి హోమం, రుద్ర సహిత చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించి పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి జగద్గురువులు ఆధ్యాత్మిక సందేశం అందించారు. "దేవాలయం కేవలం కోరికలు తీర్చుకునే కేంద్రం కాదనీ, ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించే పవిత్ర స్థలం" అని పేర్కొన్నారు. ప్రతిరోజూ సూర్య నమస్కారాలు చేయడం ద్వారా ఆరోగ్యం, ఉత్సాహం, మానసిక ప్రశాంతత లభిస్తాయని సూచించారు. అలాగే "విడిపోతే పడిపోతాం.. కలిసి ఉంటే బలంగా ఉంటాం" అంటూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం ఎంతో అవసరమని వివరించారు. మహిళలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, సంప్రదాయ విలువలను పాటించాలని సూచించిన స్వామీజీ, శారీరక ఆరోగ్య సంరక్షణలో భాగంగా తలకు నూనె రాయడం ప్రాముఖ్యతను కూడా వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.



ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు మండల కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం పంచుకున్నారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎల్ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, దావు సంపత్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మణికంఠ, రాములు యాదవ్, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బండారుపెల్లి లక్ష్మణ్, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, మాచర్ల అంజయ్య, బోయిని కృష్ణ, రజాక్, సర్పంచులు పెరుక రవి, జినుక మారుతి, నీలం చంద్రారెడ్డి,అసోద శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు చిరంజీవి,ఎలుక రాజు, పెంట వినోద్ కుమార్, మార్క నర్సయ్య, గుంటి మల్లేశం, అలువాల కుమార్, మార్క మొండయ్య, తాళ్లపల్లి కిరణ్, కాసర్ల సంపత్, చింతిరెడ్డి తిరుపతిరెడ్డి, వరాల అనిల్, మల్యాల సంపత్, బూత్కూరు సంపత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.అల్లునూరు చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, ప్రయాణికులకు పంచారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్షి ్మనారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, కంది చిన్న అశోక్ రెడ్డి,కుంబాల లింగయ్య, కాత కొమురయ్య, మహేష్, కొమురయ్య, జూప నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలన్ని హరితమయం కావాలి

-- ఎంఈఓ విడపు శ్రీనివాస్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో మొక్కలు నాటినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా చెల్పూరులోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంతడపుల కస్తూరితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా



సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ... నాలుగు రాళ్ల సంపాదించాలనే ఆలోచన కంటే, నాలుగు మొక్కలు నాటితే భావితరాలకు గొప్ప సేవ చేసిన వారమవుతామని అన్నారు. మొక్క తల్లి లాంటిదని, దానిని సంరక్షిస్తే భవిష్యత్తులో మనకే ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులకు వివరించారు. త్వరలోనే ఉపాధి హామీ పథకం ద్వారా పాఠశాల ఆవరణలో సుమారు 100 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... బడిబాట కార్యక్రమాలను ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కలుషిత వాతావరణంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, మండలంలోని పాఠశాలలన్నింటిని హరితమయంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ పోలోజు రాజ సులోచన, ఎకో క్లబ్ ఇంచార్జీ స్వర్ణలతాదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు చిరుత శ్రీనివాస్, సుధాకర్, ఇనుగంటి అనురాధ, సీఆర్పీలు సుధామన్, రమేష్ తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో యువకుల జీవితాలు చిత్తు

-- ఏసిపి మాధవి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఆనందం కోసం యువత మత్తు పదార్థాలను సేవిస్తే రేపటి వారి భవిష్యత్తు చిత్తవుతుందని హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి తెలిపారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలో, సింగాపూర్ లో విద్యాసంస్థలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న పలు పాన్ షాపులు, కిరణం షాపులలో పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



రేపటి భావి భారత పౌరులు అయిన విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యా సంస్థలకు వంద మీటర్ల లోపు ఉన్న షాపుల వద్ద నిలువ ఉంచిన మత్తు పదార్థాలకు చెందిన సిగరెట్, గుట్కాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. విద్యాసంస్థల పరిధిలో ఎవరైనా మత్తు పదార్థాలకు సంబంధించిన విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీల్లో హుజూరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, ఏఎస్ఐ రాజేశ్వర రావు, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

మానకొండూర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మండల కాంగ్రెస్ నేతలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నేతలు తాళ్ల పెళ్లి సంపత్ గౌడ్,రామిడి శ్రీనివాస్ రెడ్డి, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, బోట్ల స్వరూప కిషన్, రామిడి తిరుపతి, గొల్లన కొమురయ్య, కొంద్ర సురేష్, వరహాల చారి, కనకం కుమార్, ఓదెలు, సహదేవ్, నరేష్, దేవయ్య, మాసం రామకృష్ణ, మండల నాయకులు పాల్గొన్నారు

ప్రశ్నించే యువశక్తి దేశానికి బలం.....

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ; భారత రాజ్యాంగ పరిరక్షకుడు, ప్రజా నాయకుడు రాహుల్ గాంధీకి యూత్



కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా, రాహుల్ గాంధీ ఈ దేశ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటం యావత్ దేశానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజా నాయకునిగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భిభారత్ జోడో యాత్ర భి ద్వారా దేశంలో ఐక్యత, సామరస్యం, ప్రేమ సందేశాన్ని లక్షలాది మంది ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భారతదేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అసమానతలపై పార్లమెంటులో, ప్రజాక్షేత్రంలో ఆయన గళమెత్తుతూ, యువత, రైతులు, మహిళల ఆకాంక్షలకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తున్నారనీ, దేశ సమగ్రతను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతున్న రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ కుటుంబం, ప్రతి కార్యకర్త సైనికుడిలా వార్డు స్థాయి, గ్రామస్థాయిలో ప్రజలందరికీ అండగా నిలవాలని, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త కంకణబద్ధులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు వీరమనేని పరుశురాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, దొడ్డే సంధ్య, కార్యదర్శి సజ్జు, హుజురాబాద్ ప్రధాన కార్యదర్శి రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాన్ షాపులు,బెల్ట్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్‌ఆలం ఉత్తర్వుల మేరకు హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో ప్రభుత్వ



పాఠశాలలకు వంద మీటర్ల లోపు ఉన్న జమ్మికుంట పట్టణంలోని పాన్ షాపులు, బెల్ట్ షాపులను జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి వ్నాసశెట్టి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నిల్కూరి వాసు రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జమ్మికుంట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న పేషంట్లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట ఆస్పత్రి పలు గ్రామాలకు కూడలిగా



ఉన్నటువంటి జమ్మికుంట పట్టణంలో ఉన్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి, అందుకు తగిన డాక్టర్లను సిబ్బందిని వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలం నుండి 30 పడకల ఆసుపత్రిగా పరిమితం చేశారని, రెండు నెలల క్రితం 50 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ ఆచరణలో అడుగు ముందుకు పడలేదన్నారు. చిన్న చిన్న ప్రమాదాలు జరిగిన ఎక్స్రే సౌకర్యం లేకపోవడం వలన సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీనితో ఆర్థిక భారం పడుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ లేకపోవడం వలన స్థానిక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు పేషంట్ల నుండి పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పేషెంట్లకు అన్ని రకాల టెస్టులు చేయాలని అన్నారు. డయాలసిస్ సెంటర్ ప్రకటించి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు అమలు కావడం లేదని దీనివలన డయాలసిస్ పేషెంట్లు హనుమకొండ, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా పేపర్ ప్రకటనలకే డయాలసిస్ కేంద్రం మంజూరు అయిందని ప్రకటిస్తున్నారని ఆచరణలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులందర్నీ వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్పటల్లో సరిపడ డాక్టర్ లేకపోవడం వల్ల రోగులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను, స్టాప్ నర్స్ లతో పాటు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది దూర ప్రాంతాల నుండి కాకుండా జమ్మికుంట చుట్టుపక్కలలోనే నివాసం ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమయపాలన పాటించని ఎల్.డి.సి,యు.డి.సి, ఫార్మసిస్టులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామ గ్రామాన కేంద్ర పథకాల అమలుకై ప్రతి కార్యకర్త పనిచేయాలి..

బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి.....

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

బిజెపి ఓబీసీ మోర్చా హుజురాబాద్ అసెంబ్లీ మండల కన్వీనర్ల సమావేశం శుక్రవారం జమ్మికుంట పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సు పరిపాలన జిల్లా కన్వీనర్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తూ గ్రామంలోని చిట్టచివరి ప్రజలకు పథకాలు అందించే వరకు ప్రతి ఓబిసి మోర్చా కార్యకర్త పనిచేయాలని అలాంటప్పుడే బిజెపి పార్టీపై నమ్మకం పెరుగుతుందని ఆ దిశగా అందరం పనిచేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ ఇంగిలి ప్రభాకర్, మండల ప్రబారీలు శ్రీపర్తి ప్రవీణ్, ఉప్పు దుర్గయ్య, చంద్రమోళి, మల్లేష్, బిజెపి నాయకులు పొట్లాల మల్లేష్, ఆవుల తిరుపతి, సిరియాల విజయ్, సుమన్ లతో పాటు పాల్గొన్నారు.

జమ్మికుంట చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట చేనేత సహకార సంఘం ఎన్నికల్లో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనగా ఎన్నికైన పాలకవర్గానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ, చేనేత రంగం పురోగతికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉడుత రమేష్, సభ్యులు రాజేందర్, దామోదర్, రాజమోళి, శ్రీను, సంధ్య, నరోజన, మల్లయ్య, శివ

వరుణ దేవుని కటాక్షం కోసం గ్రామస్థులు గ్రామదేవతలకు జలాభిషేకం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని బోగంపాడు గ్రామంలో వరుణ దేవుడు కరుణించాలని హనుమాన్ దేవాలయంతో పాటు మహాలక్షి మ్మ, భూలక్షి మ్మ, సమేత బొడ్రాయి, పెద్దమ్మతల్లికి గ్రామస్తులు జలాభిషేకం నిర్వ హించారు. శుక్రవారం భోగంపాడు గ్రామంలో



హనుమాన్ దేవాలయంతో పాటు మహాలక్షి మ్మ భూలక్షి మ్మ సమేత బొడ్రాయి, పెద్దమ్మతల్లి దేవాలయాల్లో గ్రామ సర్పంచ్ నిర్మల రఘుపతి రెడ్డి, ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంతో పాటు నియోజ కవర్గంలోని రైతాంగం వర్షాలు లేక ఆగమయ్యే పరిస్థితి ఉందని మృగశెల ప్రారంభ దశలోనే వర్షాలు కురిసి రైతులు విత్తనాలు పెట్టి సంతోషించే సమయంలో ఇంతకాలం అయిన గాని వర్షాలు కురవడం లేదు అందుకని గ్రామంలోని ప్రజలందరూ హనుమాన్ దేవాలయం తో పాటు మహాలక్షి మ్మ భూలక్షి మ్మ బొడ్రాయి పెద్దమ్మతల్లి జలాభిషేకం నిర్వహించడం జరిగిందన్నారు వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట గోడ్డు గోదా, చల్లగా ఉండాలని వర్షాలు పడి రైతంగం అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కాసం ఇంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ కళ్లెం సత్యనారాయణరెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు ఎక్కటి మధుసూదన్ రెడ్డి, జిల్లెల్ల తిరుపతిరెడ్డిలతోపాటు గ్రామ ప్రజలు, మహిళలు వందలాది మంది పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

వీణవంక,ప్రభాతవార్త:

వీణవంక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ లోకసభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ 56 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి మండల నేతలతో కలిసి కేక్ కట్ చేశాడు.అనంతరం రఘుపాల్ రెడ్డి,మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర కాశ్మీరు నుండి కన్యకా కుమారి వరకు పాదయాత్ర చేసి దేశ ప్రజల మన్నలను పొందిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్,ధర్మకర్త మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,కర్ర తిరుపతి రెడ్డి, మ్యాక వీరయ్య,మధుకర్ మండల నేతలు



